

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

08 పేజీలు | శుక్రవారం 03 నవంబర్ 2023 | www.navatelangana.com



సీఎం కుటుంబానికి ఏటీఎంలా కాళేశ్వరం ప్రాజెక్టు

- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ
- మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనను అడ్డుకున్న పోలీసులు

▸ వివరాలు మెయిన్ లో..



ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాకోరు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్య
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

▸ మెయిన్‌లో..



సింగరేణిలో 'సత్తెన్న' సత్తా..

- సానుభూతి పవనాలతో 'సానుకూలం'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా సింగరేణి ప్రాంతమైన భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు (సత్తెన్న) అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గతంలో రెండుసార్లు గట్టి పోటీనిచ్చి ఓటమి చవిచూసిన సత్తెన్న ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. సానుభూతి పవనాలతో ఊపు కనిపిస్తుండడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆశావహ వాతావరణం నెలకొంది. 2009లో భూపాలపల్లి నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటికి జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో రెండుసార్లు కాంగ్రెస్, ఒక్కసారి టీఆర్‌ఎస్ విజయం సాధించాయి. గత మూడు ఎన్నికల్లో గండ్ర సత్యనారాయణరావు బిజెపి, ఎఐఎఫ్‌బి నుండి పోటీ చేశారు. తాజాగా కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నారు. వరుస ఓటములే తనకు విజయసోపానాలని సత్తెన్న విశ్వసిస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో ప్రధాన పార్టీ అభ్యర్థులకు వణుకు పుట్టించిన సత్తెన్న ఈసారి గెలుపు నాదేనన్న ధీమాలో వున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సింగరేణి ప్రాంతమైన భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. గత మూడు ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి బరిలోకి దిగి గట్టిపోటీనిచ్చి అందరినీ ఆకర్షించిన గండ్ర సత్తెన్న ఈసారి జాతీయ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్నారు. వరుస ఓటముల నేపథ్యంలో నియోజకవర్గంలో సానుభూతి పవనాలు సైతం అనుకూలాంశంగా మారుతుండడంతో గండ్ర సత్తెన్న తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం ప్రజల మధ్య వుండడమే కాకుండా, నియోజకవర్గంలో సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తారన్న నమ్మకం ప్రజల్లో వుండడం 'సత్తెన్న'కు కలిసొచ్చే అంశంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయన్న ప్రచారంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నాయి.

భూపాలపల్లి నియోజకవర్గంలో ఒకసారి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా, మరోమారు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన గండ్ర సత్తెన్న ప్రతిసారి తన సత్తా చాటారు. ప్రధాన పార్టీ అభ్యర్థులకు గట్టిపోటీనిచ్చి నువ్వా ..? నేనా ? అన్న విధంగా చెమటలు పట్టించారు. ఈసారి ఎన్నికల్లో మాత్రం జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి సత్తెన్న రంగంలోకి దిగడం కలసొస్తుందన్న ధీమా ఆ పార్టీ శ్రేణులు, సత్తెన్న అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. బిఆర్‌ఎస్ పార్టీపై వున్న వ్యతిరేకత, సత్తెన్నపై వున్న సానుభూతి పవనాలు కాంగ్రెస్ సత్తెన్నను విజయతీరాలకు చేరుస్తాయని పరిశీలకులు సైతం భావిస్తుండడం గమనార్హం.

వరుస ఓటములే విజయసోపానాలు..

గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి పోటీ చేసి, తన సమీప ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుపై 15 వేల 635 మెజార్టీతో విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్

▸ మిగతా 2లో...



మోడీ ప్రభుత్వ

ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశానికి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా వారు హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో 44వ స్థానంలో ఉన్న పేదరికం 84వ శాతానికి చేరిందని అన్నారు. మోడీ కార్పొరేట్ల కొమ్ముకాస్తూ పేద ప్రజలకు కొనుగోలు శక్తిని దెబ్బతీస్తూ గ్యాస్ పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటే విధంగా పెంచి పెత్తందారుల కొమ్ము కాస్తున్నట్టు చెప్పారు. విద్యా వైద్య వ్యవస్థ నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. ప్రభుత్వ రంగ స్థలం సంస్థల మీద మోడీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని తుంగలో తొక్కి నిరుద్యోగులుగా మార్చిన ఘనత మోడీకే ఉన్నదని అన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలిచే ఏ శక్తులనైనా ప్రజలు గెలిపించాలని కోరారు. భూపాలపల్లి జిల్లాలో జనవరి 25న జిల్లా వ్యాప్తంగా ఉ పేద ప్రజలు పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎదురోడ్డుతూ పోరాడుతున్నారని అన్నారు. వారికి పట్టాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఆ భూములకు కేంద్రం హామీ ఇచ్చిన రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొలం రాజేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, ఆత్కూరు శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇస్సునం మహేందర్, పార్టీ మండల నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ 3 నుండి 10 వరకు

నామినేషన్ల స్వీకరణ

- రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు 100 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ప్రచారం నిషిద్ధం
- ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్

నవతెలంగాణ- ములుగు

నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ప్రక్రియ మొదలై నవంబర్ 10 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నట్లు, నామినేషన్ పత్రాలు సమర్పణ సమయంలో అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ అన్నారు. గురువారం ములుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణపై ములుగు ఎన్నికల రిటర్నింగ్ అధికారి

▸ మిగతా 2లో...





గులాబీపార్టీకి 'అజీజ్‌ఖాన్' గుడ్‌బై

- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
- అదే బాటలో మరికొందరు కీలక నేతలు
- పశ్చిమ నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణలు

▸ మిగతా 2లో...

నవతెలంగాణ-హనుమకొండ/హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో గులాబీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌కు అత్యంత సన్నిహితుడు మూడుసార్లు కార్పొరేటర్ గా గెలిచిన నాయకుడు ప్రస్తుతం జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్‌గా కొనసాగుతున్న అజీజ్ ఖాన్

c m y k

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం నవంబర్ 03, 2023 www.navatelangana.com

సింగరేణిలో 'సత్తెన్న' సత్తా ..

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 69 వేల 918 ఓట్లు రాగా, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) అభ్యర్థిగా పోటీ చేసిన గండ్ర సత్యనారాయణరావుకు 54 వేల 283 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో 15 వేల 635 ఓట్ల మెజార్టీతో గండ్ర వెంకటరమణారెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి పొత్తు నేపథ్యంలో ఈ నియోజకవర్గాన్ని బిజెపికి కేటాయించడంతో టిడిపి నేతగా వున్న గండ్ర సత్యనారాయణరావు బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన సిరికొండ మధుసూదనాచారి 7 వేల 214 ఓట్ల మెజార్టీతో తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిపై విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారికి 65 వేల 113 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 57 వేల 899 ఓట్లు, బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన గండ్ర సత్యనారాయణరావుకు 57 వేల 530 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థికి, గండ్ర సత్తెన్నకు కేవలం 369 ఓట్ల స్వల్ప తేడా మాత్రమే వుండడం గమనార్హం. ప్రతి ఎన్నికల్లో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకువెళ్లే సత్తెన్న ఈసారి విజయంపై విశ్వాసంతో వున్నారు. కాంగ్రెస్ తొలి జాబితాలోనే సత్తెన్న పేరు ఖరారు కావడంతో పార్టీ శ్రేణుల్లోనూ అమితోత్సాహం వెల్లివిరుస్తుంది.

గులాబీ పార్టీకి 'అజీజ్‌ఖాన్' గుడ్‌బై

మొదటి పేజీ తరువాయి...

గులాబీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాదులో రేవంత్ రెడ్డి నివాసంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఆయనతోపాటు కాజీపేట ప్రాంతానికి చెందిన సీనియర్ నేత మాజీ కార్పొరేటర్అబుబక్కర్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, రామప్ప అకాడమీ చైర్మన్ ఐలి చంద్రమౌళి గౌడ్ , కాంటిస్తేడ్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ నాగపురి పద్మావతి గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ గోపు సారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాజిద్ పాషా, సాజిద్ ఖాన్ 11వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు కందుల సజన్ కాంత్, 11వ డివిజన్ జనరల్ సెక్రటరీ ఇల్లందుల సుభద్ర సదానందం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఊహించిన షాక్ తగిలింది. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్‌కు అత్యంత సన్నిహితులు, హన్మకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, మాజీ కార్పొరేటర్ అజీజ్ ఖాన్ తోపాటు మరో సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్, ముస్లిం మైనార్టీ నేత అబూబక్కర్, కాజీపేట మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, ముస్లిం, మైనార్టీ సీనియర్ నేతలతోపాటు రామప్ప పోలీస్ అకాడమీ చైర్మన్ ఐలు చంద్రమౌలి గౌడ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తీరా ఎన్నికల ముంగిట బీఆర్ఎస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు తలనొప్పిగా మారనున్నాయి.



మా తోటలను పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మేడారం, నార్లాపూర్ మరియు రంగాపూర్ గ్రామాల్లో గురువారం నాబార్డ్ సహకారంతో వనసమాఖ్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతోటలను నాబార్డ్ అధికారులు ఏజీఎం స్వాతి తివారి హైదరాబాద్, డిడిఎం రవి సందర్శించారు. ఈ సందర్భంగా అధికా రులు గిరిజన రైతులకు పండ్ల తోటల పెంపకంపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే గిరిజనుల జీవనోపాదుల యూనిట్స్ లలో కన్నెపల్లి గ్రామంలో టైలరింగ్ యూనిట్, పాడిపశువుల యూనిట్‌ను ప్రారంభించారు.అలాగే వన సమాఖ్య పస్రా కార్యాలయంలో కార్యక్రమంలో నిర్వస్తున్న పలు రికార్డులు ను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వనసమాఖ్య సీఈవో శ్రీనివాసులు కోఆర్డినేటర్ రమేష్ లీడర్లు రైతులు పాల్గొన్నారు.

సిఆర్‌టిలను భర్తీ చేస్తాం : ట్రైబల్ వెల్ఫేర్ డిడి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారమే సిఆర్టి పోస్టులను భర్తీ చేసినట్లు ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ పోచం గురువారం ప్రకటన రూపంలో తెలిపారు. గత సంవత్సరం 303 మంది అభ్యర్థులు సిఆర్టి పోస్టుల్లో కొనసాగగా తిరిగి ఇదే సంవత్సరం వారిని ఆయా పోస్టుల్లో 253 మంది అభ్యర్థులను తిరిగి నియమించామన్నారు. కొంతమంది ఉపాధ్యాయ అభ్యర్థులు మిగిలిపోగా వారిని అర్హత అనుభవం బట్టి అర్హులైన అభ్యర్థులనుఐటిడిఏపివో అనుమతి మేరకు 43 మంది ని తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నవంబర్ 3 నుండి 10 వరకు నామినేషన్ల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి...

ఐటిడిఏ పీఓ అంకిత్ మీడియా సమావేశం నిర్వహించి చేసిన ఏర్పాట్లను వివరించారు. రిటర్నింగ్ అధికారి అంకిత్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9న విడుదల చేసిందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టు దిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని అన్నారు. అక్టోబర్ 31 వరకు నూతన ఓటరు దరఖాస్తుకు అవకాశం కల్పించామని, పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని అన్నారు. నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటిని కార్యక్రమం ఉంటుందని, నవంబర్ 15 వరకు నామినేషన్ పత్రాలు ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 15న సాయంత్రం స్వతంత్ర అభ్యర్థులకు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించి పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. నామినేషన్ వేసే రోజు కన్నా ఒకరోజు ముందు విధిగా బ్యాంక్ ఖాతా ప్రారంభించి అట్టి పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్ర సమర్పణ సమయంలో అందించాలని అన్నారు. అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని, 2 కంటే ఎక్కువ నియోజకవర్గాలలో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయడానికి వీలులేదని అన్నారు. అభ్యర్థితో సహా ఐదుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి చాంబర్లో అనుమతి ఉంటుందని తెలిపారు. నామినేషన్ ఫారంతో పాటు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మిగతా పత్రాలు విధిగా సమర్పించాలని అన్నారు. పత్రాలు సమర్పించలేని స్థితిలో ఉంటే వాటిని సమర్పించడానికి రిటర్నింగ్ అధికారిచే నోటీసు పొందాలని, నోటీసులో పేర్కొన్న తేదీ సమయానికి వాటిని విధిగా సమర్పించాలని, నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఎన్నికల ఖర్చు అభ్యర్థి ఖాతాలో జమ కావడం ప్రారంభమవుతుందని తెలిపారు. ములుగు తాహసిల్దార్ విజయ భాస్కర్, మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించినామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లను స్వీకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ములుగు ఆర్అండ్బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ములుగు రిటర్నింగ్ అధికారి కార్యాలయంను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ సందర్భంగా నామినేషన్ ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్‌లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్ లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయా లని, నామినేషన్ కి వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా

ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్ పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహించాలని అన్నారు. పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ములుగు రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ పీఓ అంకిత్, ములుగు తాహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం సిబ్బంది డీటీలు అనిల్, చైతన్య, విజయ్ కుమార్, ఈడియం దేవేందర్ పాల్గొన్నారు.

నిబంధనల మేరకు అధికారులు పనిచేయాలి : జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికలు కమిషన్ నిబంధనలు అధికారులు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు.గురువారం సమీకత కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా ఎన్నికల నిర్వహణ పై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడుతూ... ఎన్నికల విధుల ను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రస్తుత సమయంలో ఎవరికి సెలవులు మంజూరు చేయడం కుదరదని, ఎట్టి పరిస్థితులలో రిలాక్సేషన్ లభించిందని అన్నారు. 1950 కాల్ సెంటర్, సి - విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. రేపటి నుంచి మూడు రోజులపాటు ఎన్నికల పరిశీలకులు కౌశిక్ రాయ్ భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పర్యటిస్తారని , ఎన్నికల పరిశీలకుల పర్యటన నేపథ్యంలో ఖర్చులు రిజిస్టర్లు, నివేది కలు సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల పర్యటన జిల్లాలో 3 సార్లు ఉంటుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 5 వరకు మొదటిసారి, నవంబర్ 9 నుంచి నవంబర్ 30 మధ్యలో రెండోసారి, డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 5 మధ్యలో మూడోసారి ఎన్నికల పరిశీలకుల పర్య టన ఉంటుందని దానికి అవసరమైన సదుపాయాలు ఏర్పా టు చేయాలని సూచించారు. జిల్లాలోని నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డును ముద్రింపజేసి వాటిని పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని తెలిపారు. సెక్టార్ అధికారులకు నవంబర్ 20 నుంచి అవసరమైన వాహనాలు ఏర్పాటు చేయాలని, ఈవీఎం య0త్రాల కమిషనింగ్ పోలింగ్ మెటీరియలను సిద్ధం చేసుకోవాలని, బ్యాటరీలు జాగ్రత్తగా నిలువ చేసి ఉంచాలని అన్నారు. రికార్డింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు శిక్షణకు హాజరుకాని సిబ్బంది వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి , ఎన్నికల నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల ఓసిపిలో కార్మికుల సేఫ్టీ విధానం భేష్

సింగరేణి కాలరీస్ సేఫ్టీ అధికారి రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో తాడిచెర్లలోని కాపురం బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు, కార్మికుల కోసం చేపట్టిన సేఫ్టీ విధానం భేష్ ని సింగరేణి కాలరీస్ సేఫ్టీ అధికారి ఎస్ వి రావు అన్నారు. 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని సింగోణి కాలరీస్ బృందం ఎన్‌వి రావు జీఎం, ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఓసిపిని గురువారం తనిఖీ నిర్వహించారు. అందు లో భాగంగా ఉదయం స్పెషల్ సేఫ్టీ కమిటీ వారితో సమావేశమై ఆక్సిడెంట్ స్థితిగతులు తెలుసుకొని సేఫ్టీ అవేర్నెస్ పైన సభ్యులకు అవగాహన కల్పించారు. టీం సభ్యులందరూ మైన్ ను తనిఖీ చేసి వర్కింగ్ ప్లేస్ లో ఉన్న సిబ్బందిని సేఫ్టీ పైన పరీక్షించారు. సిబ్బంది సమాధానాలను విని తనిఖీ బందం సంతప్తి చెంది వారికి స్పాట్ ప్రైసేస్ ప్రజెంటేషన్ అందజేశారు. తనిఖీలు భాగంగా సాయంత్రము 2021కి గాను బెస్ట్ ప్రాక్టీస్ పైన వచ్చిన బహుమతిని ఏజెంట్ పి బాలరాజు, జీఎం పి మోహన్ రావు,మైన్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ కె సురేష్ బాబుకు అందజేశారు. అనంతరం సేఫ్టీ పై నాటికను ప్రదర్శించారు. తదుపరి క్విజ్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. టీం కన్వీనర్ ఎన్‌వి రావు మాట్లాడుతూ గనులలోని పని స్థలాలు గాని, యంత్రములు పని విధానం భేష్ అన్నారు. ఈ మైన్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఇలాగే చక్కగా కొనసాగించాలని సూచించారు. అనంతరం గని యొక్క లైటింగ్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ కార్యక్రమంలో మైన్ హెడ్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి,పిఆర్ఓ మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లోకి కేశవాపూర్-పాపయ్యపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ- ములుగు(వెంకటాపూర్)



వెంకటాపూర్ మండలంలోని కేశవపూర్ గ్రామ గొల్ల కురుమ సంఘం సభ్యులు, పాపయ్యపల్లి గ్రామ బంజారాయూత్ సభ్యులు తమపూర్తి మద్దతు బిఆర్ఎస్ పార్టీ కి తెలిపారు. ఎమ్మెల్సీ, ములుగు నియోజకవర్గం ఇంచార్జీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలోచేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్సీ పోచంపల్లి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. రాష్ట్రంలో అందరికి సంక్షేమ పథకాలు అందిస్తు అభివద్ధి పథంలో సీఎం ముందుకు నడిపిస్తున్నారు రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకై కషిచేసి గెలిపించాలని కోరారు. జడ్పీటిసి గై రుద్రమదవి అశోక్, ఎంపిపి బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం నవంబర్ 03, 2023

వరంగల్ క్రిస్టియన్ సొసైటీకి అండగా ఉంటా : నన్నపునేని

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ క్రిస్టియన్ సొసైటీకి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా గురువారం తూ ర్పులో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్లు యూనిటీగా ఉంటేనే లాభం జరుగుతుందన్నారు. తూర్పు నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు సమాధుల తోట, క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేసేబాధ్యత తనదేనన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే తాను కార్పొరేటర్ మేయర్ ఎమ్మెల్యే అయ్యానని తనకు కులమత బేధాలు లేవని ఎలాంటి అవసరం ఉన్న తన దష్టికి తీసుకురావాలన్నారు.ఈసందర్భంగా తనకు మద్దతిచ్చిన క్రిస్టియన్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సొసైటీ ప్రతినిధులు, పాస్టర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

- జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహమూర్తి



నవతెలంగాణ-వరంగల్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని జిల్లా స్వీప్ నోడల్ అధికారి నర్సింహ మూర్తి పేర్కొన్నారు.గురువారం వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు జీడబ్ల్యుఎంసీ మెప్మా ఆధ్వర్యంలో ఓటు ఆవశ్యకత, కొత్త ఓటర్‌గా నమోదు పై కొత్తవాడ లోని పద్మశాలి భవన్ లో మహిళా సంఘాల సభ్యులకు, ఓబీ మెంబెర్స్ కు మరియు ఆర్పీలకు, చేనేత కార్మికులకు, స్థానికులతో కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించి ఓటర్ యొక్క పోలింగ్‌స్టేషన్ ఏవిదంగా తెలుసుకోవాలో తెలియజేశారు.అనంతరం నిర్వహించిన ర్యాలీలో సాంస్కృతిక సారధి కళాకారులచే పాటల ద్వారా ఓటు ఆవశ్యకతపై అవగాహన కల్పించి ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేష్ కుమార్, టీఎంసీ రమేష్, సిఓ కలిద్ అలీ పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారద ర్శకంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకు న్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి .ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గంలో శుక్రవారం నుండి జరగబోవు నామినే షన్ ప్రక్రియలో భాగంగా వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీవాకాడే, ఏఆర్ఓ విద్యాసాగర్ సంబంధిత ఎన్నికల సిబ్బందితో కలిసి వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 3న నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నవంబర్ 10న నామినేషన్ల స్వీకరణ ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను నవంబర్ 10న మధ్యాహ్నం 3 గంటలలోగా వేయాలన్నారు. కార్యాలయ పని దినాల్లో నవంబర్ 3 నుంచి 10 వరకు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 13న నామినేషన్ల స్క్రూటినీ ఉంటుందన్నారు. 15న నామినేషన్‌ల ఉపసంహరణకు తుది గడువని చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సౌకర్యార్థం నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్ డెస్క్‌లో చెక్‌చేయించుకోవాలన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ ల దాఖలుకు అభ్యర్థితోపాటు ఐదుగురికి(104)కు మాత్రమే అనుమతి ఉందన్నారు.

నామి నేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు పటిష్ట బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండి కేవలం 3 వాహ నాలనే అనుమతిస్తామని చెప్పా రు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటి స్తూ నా మినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయపార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాల న్నారు. అనంతరం వర్ధన్నపేట నియో జకవర్గంలో ఎక్స్పెండేచర్ మోనిటరింగ్ టీం, స్టాటిక్ సర్విలెన్సు టీం, వీడియో సర్వ్‌లెన్స్‌టీం, వీడియో వివింగ్ టీంలతో సమావేశమై ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ అభ్య ర్థుల ఖర్చులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార అధికారి సంజీవ్‌రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నెక్కొండ

ప్రజాస్వామ్యంలో ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా విని యోగించుకునేలా తగిన భద్రత కల్పిస్తూ స్వచ్ఛందంగా ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. ఓటర్లు తనకి ఎందుకులే అని అనుకోకుండా తమ ఓటు హక్కును అందరూ ఓటు వేయాలన్నారు. ఓటుహక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా విని యోగించుకుని రాజ్యాంగం కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్‌ను వారే నిర్ణయించుకోవాలన్నారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా ముందస్తుగా నెక్కొండ మండల కేంద్రంలో గురువారం బిఎస్ఎఫ్ బలగాలతో సీఐ హతిరాం, నెక్కొండ ఎస్సై షేక్ జానీ పాషా పోలీస్ సిబ్బందితో కలిసి ఫుట్ మార్చ్ (కవాతు) నిర్వహించారు.

గుడిసెవాసుల అభివృద్ధికి సహకరించే వారికే సీపీఐ మద్దతు

నవతెలంగాణ-మట్టెవాడ



నగరంలో గుడిసెవాసుల అభివృద్ధికి సహకరించే వారికే సీపీఐ మద్దతు ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం శివనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయం తమ్మెరభవన్‌లో గడ్డం యాకయ్య అధ్యక్షతన నిర్వహిం చిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నగరంలోని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించాలన్నారు. గుడిసెవాసుల కాలనీలలో విద్యుత్,రోడ్లు,తాగునీటి సౌకర్యం కల్పించాలని, గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి పక్కాఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములలో నిలువ నీడ లేని పేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ సమావేశం లో సిపిఐ వరంగల్‌జిల్లా కార్యదర్శి మేకల రవి, పంజా ల రమేష్, ఎస్‌కే.బాషుమియా, అక్కపెల్లి రమే ష్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, గుంపెల్లి మునీశ్వరు డు, వీరగోని శంకరయ్య, గుండెబద్రి, ఆరెల్లి రవి, కంది కచెన్నకేశవులు, దామెర క్రిష్ణ, జన్ను రవి పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ అన్నారు గురువారం గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్‌కు చెందిన వివిధపార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో బిజెపి బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ కాంగ్రెస్ నాయకులు గిరిగిరి పుష్ప, అంబి సాంబరాజు, జన్ను అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లబెల్లి



పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని శనిగరం శివారు ప్రాంతంలో గురువారం రైతు సంఘం నాయకులు కృష్ణారెడ్డి, వీరాచారి, కొరబైన కుమారస్వామి రైతులతో కలిసిపంటలను పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగ య్య చెరువు ఆయకట్టు ప్రాంతంలో 300 ఎకరాలు సాగు చేస్తున్నప్పటికీ నీరందక సగంపైగా ఎండిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోయారని విమర్శించారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రంగయ్య చెరువు రిజర్వా యర్‌కు నీటిని తీసుకొచ్చినా చివరి ఆయకట్టు వరకు సరైన కాలువలు లేకపోవడంతో పంటలు నష్టపోయాయని ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారంగా అందించాలని పేర్కొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు వక్కల శివ, రమేష్, గోపాల్, గాదే అమరేందర్, ఇస్లావత్ రవి, రైతు సంఘం నాయకులు కడియాల మనోహర్, సమ్మయ్య, సారయ్య, ఉపేందర్, రవి, శ్రీను, సాంబయ్య, చందు, ఉప్పలయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం నవంబర్ 03, 2023

ఓటుహక్కును నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలి : ఈస్‌జోన్ డీసీపీ



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, తమ అమూల్యమైన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్‌అన్నారు. మండలంలోని పెద్దకోడపాకలో గురువారం రాత్రి శాయంపేట పోలీసుల ఆధ్వర్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డీసీపీ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఏదైనా నేరాలకు పాల్పడినట్లయితే దాని పర్యావసానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేసినట్లయితే ఎన్నికల కమిషన్ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. మద్యం, డబ్బులు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్, రూరల్ సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల ఆధిక్యమే లక్ష్యంగా కృషి చేయాలి

- వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్



నవతెలంగాణ-ఐనవోలు

నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఐనవోలు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ ఇంచార్జీలు, 100ఓట్ల ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ రానున్న 28రోజుల ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. గ్రామాల్లోని ప్రతీ ఓటరు దగ్గరకి వెళ్లి సీఎంకేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలపాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను కులంకుశంగా వివరించాలని తెలిపారు. మండలంలో పరిధిలోని గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులతో చర్చించాలని అన్నారు.

ప్రతిపక్ష పార్టీల టెంపరరీ లీడర్లు ఏమీచేయలేరని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా మద్దతు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరికలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పనులకు ఆకర్శితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన యాదవ, ముదిరాజ్, ఎస్సీ కమ్యూనిటీకి చెందిన కుల పెద్దలు 150 మంది గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అధికార పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీఇంటికి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజలందరూ అధికార పార్టీకి బ్రహ్మరథం పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, చల్లా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పాల్గొన్నారు.



కోడ్ ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

సి-విజిల్ యాప్ ద్వారా పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్‌ఉల్లంఘనలపై ప్రజలు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కంట్రోల్ రూమ్ సందర్శించారు. టోల్ ఫ్రీ నంబర్ 1950, సీ-విజిల్ యాప్ పని తీరును అధికారులను అడిగి తెలుసుకుని, రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్‌ను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి-విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవు తుందన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్‌ఫోటోలు, వీడియోలు సీ-విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంనుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.ఫిర్యాదు చేసినవారి పేర్లను, సెల్ నెంబర్‌లను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు. సీ-విజిల్ యాప్‌ను తమ ఫోన్లలో ప్లే-స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 49 కేసులు నమోదు కాగా అందులో 7 సమస్యలు పరిష్కారం అవ్వగా, అందులో 42 డ్రాప్ కేసులు ఉన్నాయి. ఓటర్ వివరాల కోసం 1950 టోల్ ఫ్రీ నంబర్ కాల్ చేసి తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ,అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఇతర అధికారులు ఉన్నారు.

ఆశయాల బాటలో డీవైఎఫ్ఐ అలుపెరగని పోరాటం

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి

నవతెలంగాణ-హనుమకొండ

జాతీయ ఉద్యమంలో దేశంకోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో డీవైఎఫ్ఐ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని యువత పోరాటాలకు సిద్ధం కావాలని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్‌లో డివైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డివైఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, అల్లూరి, చంద్రశేఖర్ ఆజాద్‌లాంటి విప్లవవీరుల స్ఫూర్తితో 1980 పంజాబ్ రాష్ట్రంలో లూథియానాలో ఏర్పడ్డ డివైఎఫ్ఐ నాటి నుంచి నేటి వరకు దేశంలో యువత కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని, డివైఎఫ్ఐ జెండాను నిలబెట్టడం కోసం ఎంతోమంది యువజన సంఘం నాయకులు ప్రాణాలర్పించారని, పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై, సంఘ విద్రోహ శక్తులకు వ్యతిరేకంగా నిలబడిందని, మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ, గలాన్ని వినిపించింది డివైఎఫ్ఐ, అందరికీ విద్య, ఉపాధి కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ త్యాగం, పోరాటం, పురోగతి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, ఆశయాల బాట



లో అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ 43 ఏళ్ల నుంచి యువత గుండె చప్పుడుగా డివైఎఫ్ఐ నిలిచిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగిన స్పందించడానికి సిద్ధంగా ఉండు అనే చేగువేరా స్ఫూర్తితో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ స్పందిస్తుంది డివైఎఫ్ఐ. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించడం కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయులు అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి స్ఫూర్తితో డివైఎఫ్ఐ పని చేస్తుందన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం డివైఎఫ్ఐ చేస్తున్న పోరాటాల్లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు సముద్రాల అనిల్, శివరాత్రి కర్ణాకర్, వంగాల ప్రణయ్, అశోక్ ,సతీష్ పాల్గొన్నారు.

వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలి

- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ- హనుమకొండ

హనుమకొండ నగరంలోని చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలని వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినియ్‌భాస్కర్ అన్నారు. గురువారం హనుమకొండలోని చిరు వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో అశోకజంక్షన్ నుండి బీఆర్ఎస్ జిల్లా కార్యాల యం వరకు చిరువ్యాపారుల అంతా కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో చిరు వ్యాపారులు వ్యాపారాలు చేస్తుంటే వారికి ట్రాఫిక్, మున్సిపాలిటీ ద్వారా అనేక అభ్యంతరాలు వ్యక్తమై వారి వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా ఉండేది అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిరు వ్యాపారులకు అండగా ట్రాఫిక్, మున్సిపాలిటీ అధికారుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నానన్నారు. వ్యాపారులంతా కలిసినీతిగా నిబద్ధతతో పనిచేయాలని ఆర్థికంగా ఎదిగినప్పుడే నాకు సంతోషమని అన్నారు. కాజీపేట నుండి హనుమకొండ వరకు 6000 మంది చిరు వ్యాపారులు ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. వారికి ఏ కష్టం వచ్చినా వారికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసానిచ్చారు. మీరు ఈ ఎలక్షన్ లో ఒక్కొక్కరు ఒక్కొక్క వినయ్ భాస్కర్, కేసీఆర్ లాగా ప్రచారం చేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమానికి ఖాసీం సభాధ్యక్షత వహించగా రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్లవెంకటేశ్వర్లు, ఖుద్దుస్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్తార్, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, నాయకులు హరిచంద్రు, రాహుల్, సర్వర్, వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవాల ని డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎన్జీవోస్ కాలనీ నుండి అధికారులు, డాక్టర్లు, సిబ్బందితో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి అని అలాగే ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఉమాశ్రీ, వడ్డేపల్లి యూపీహెచ్‌సీ వైద్యాధికారి మాలిక, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ఆర్‌బిఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గ ప్రసాద్, డిప్యూటీ డెమో ప్రసాద్,సిహెచ్ఓ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కునువినియోగించుకోవాలి

- డీఎస్పీ వెంకటేశ్వర బాబు



నవతెలంగాణ-మరిపెడ

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరుతూ మరిపెడ మండలంలోని గురువారం పోలీస్ కవాతు నిర్వహించినట్లు తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లంచర్ల, బావాజీగూడెం, తాళ్ల ఊకల్, తదితర సమస్యాత్మకంగా ఉన్న గ్రామాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. తొర్రూరు, సిఐ మరిపెడ లావుడ్య రాజు, స్థానిక ఎస్సై దూలం పవన్ కుమార్, సెంట్రల్ ఫోర్స్ బిఎస్ఎఫ్, సిబ్బందితో ప్రజలు ఎలాంటి భయాలు, ప్రలోబలకు లోనవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఫ్లాగ్ మార్చ్ చేయడం జరిగిందని వివరించారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మంత్రి దయాకర్‌రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని ఫతేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ కసర బోయిన మౌనిక, మాజీ వార్డ్ మెంబర్ పూజారి రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు సూరిబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నాలమాస ప్రమోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేరారు. వీరికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే గులాబీ పార్టీకి బలం, బలగం


- ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ



నవతెలంగాణ-పెద్దవంగర

కార్యకర్తలే గులాబీ పార్టీకి బలం, బలగం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక కార్యకలాపాలను ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వాగ్దానాలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎర్రబెల్లి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, శ్రీరాం సుధీర్, బొమ్మెర బోయిన రాజు, జ్ఞానేశ్వర చారి, సర్పంచ్ గాజుల శోభ ప్రసాద్ రావు, ఎంపీటీసీ సభ్యులు ఎర్ర సబిత, ఏదునూరి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబుద్దీన్, మాజీ ఎంపీటీసీ జాటోత్ కమలాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరుట్ల వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎర్ర వెంకన్న, మంచినీళ్ల నవీన్, ఎడ్ల చిరంజీవి, ఉట్ల వీరారెడ్డి, చిలుక బిక్షపతి, పానుగోత్ ప్రదీప్, కూతురు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కోరుతూ పూజలు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని కోరుతూ మండలంలోని హరిపిరాల గ్రామంలో శ్రీ కోటి లింగాల స్వామి ఆలయంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిండ్ల ఎస్‌ఎస్విని రెడ్డి గెలవాలని స్వామివారికి 101 కొబ్బరికాయలను కొట్టారు. అనంతరం గ్రామంలో బొడ్రాయి వద్ద పూజలు చేసి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు హామీలను గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ శారద మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, శీలం హరిత బోలగాని స్వర్ణ, గ్రామ మాజీ సర్పంచ్ సోమారెడ్డి వల్లపు నారాయణ, రావుల కిషన్ రెడ్డి, దాసరి దశరథ, రావుల రణధీర్ రెడ్డి, తోట అశోక్, సురేష్, వెంకన్న, రాములు, మధు పాల్గొన్నారు.

నేను మీ వాడిని మానుకోట ప్రజలకు సేవకున్ని

- ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

నేను మీ..వాడిని.. మానుకోట ప్రజలకు సేవకున్ని.. తెలంగాణ రాకముందు మానుకోట ఎట్లుండే..! కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఇప్పుడెట్లుంది ఆలోచన చేయండని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి నుంచి 8వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తాను గెలిపించిన నాటినుంచి ప్రజల వెంటే ఉన్నానని 24 గంటలు 365 రోజులు ప్రజలకు అందుబాటులో ఉన్నాను అన్నారు. మానుకోట ప్రజల ఆత్మ గౌరవాన్ని పెంచానని మానుకోట జిల్లా ఏర్పాటులో భాగస్వామ్యం అయ్యారని అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఇంటింటికి త్రాగునీరు ఇవ్వడంతో రోడ్లు మురికి కాలులు అభివృద్ధి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కేటాయించిన 50 కోట్ల రూపాయల నిధులతో పనులు కొనసాగుతున్నాయని అన్నారు. మానుకోట ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభివృద్ధి చేసే వ్యక్తిని గెలిపించుకోవాలని అందుబాటులో ఉండే వారిని ఆదరించాలని అన్నారు. విద్యా వైద్యం ఉపాధి విద్యుత్ రంగాలలో అభివృద్ధి సాధించామని ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలు తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఇన్చార్జీలు, బాధ్యులు పాల్గొన్నారు.

నాగెలుపులో మీ ఓట్లు సింహభాగాన ఉండాలి

- ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ-మరిపెడ

ఎన్నికల్లో నా గెలుపులో వికలాంగుల (దివ్యాంగులు) కీలకం కానున్నాయని మీ ఓట్లు నాకు సింహభాగాన పడాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక భార్గవ్ ఫంక్షన్ హాల్లో డోర్నకల్ నియోజకవర్గం వికలాంగుల సమావేశం ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గౌని యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో దివ్యాంగులకు 500 రూపాయలు పింఛన్ రాగ కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక 1500 చేసిన ఘనత ఆయనదే అన్నారు. అంతటితో ఆగకుండా దానిని డబల్ 3000 చేశారన్నారు. ఇటీవల కాలంలో కెసిఆర్ నాలుగువేల పింఛన్ పంపిణీ చేశారన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే 6000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని రెడ్యానాయక్ పేర్కొన్నారు. అంతేగాక నరేంద్ర మోడీ పరిపాలిస్తున్న రాష్ట్రం గుజరాత్‌లో 600 నుండి 1100 రూపాయలు పింఛన్ ఉందని తెలిపారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో కర్ణాటకలో 1100 రూపాయలు, రాజస్థాన్‌లో 750 రూపాయలు, మధ్యప్రదేశ్‌లో కేవలం 300 నుండి 500 లోపు పింఛన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలోని వికలాంగులకు అత్యధికంగా పింఛన్ ఇచ్చి ఆదుకున్న తెలంగాణ దివ్యాంగుల ముద్దుబిడ్డ కేసీఆర్ అన్నారు. వికలాంగుల కోసం ఆలోచించి వారి సంక్షేమం కోసం 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు.వారికి పింఛను పెంచినందుకు కెసిఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావడానికి ప్రతి దివ్యాంగుడు తన కుటుంబంతో పాటు పక్కింటి వారి ఓట్లు కూడా వేయించాలని వారిని ఎమ్మెల్యే వేడుకున్నారు. ఈ సమావేశంలో దివ్యాంగుల సంఘం నాయకులు యాకూబ్ పాషా, నియోజకవర్గ నుండి తరలివచ్చిన దివ్యాంగులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాజ్యంతోనే పేదలకు రక్షణ

- కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని రక్షణ లభిస్తుందని కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గురువారం భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి మురళి నాయక్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ నాటి నెహ్రూ ప్రభుత్వం మొదలు రాజీవ్ గాంధీ వరకు దేశాన్ని సాగు, తాగునీరు, విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగ రంగాలలో సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడంలో అనేక రంగాల్లో కృషి చేసిందన్నారు. నాటి సాగునీటి ప్రాజెక్టులు నేటి ప్రజలకు ఉపాధినిస్తున్నాయని, విద్యుత్ ప్రాజెక్టులు భారతదేశానికి వెలుగునిస్తున్నాయని, పరిశ్రమలు యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తున్నాయన్నారు. ఇంది ాగాంధీ బ్యాంకులను జాతీయకరణ చేసి రైతాంగాన్ని రుణ విముక్తులను చేసిందన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాలు కాంగ్రెస్ సాధించిన విజయాలన్నారు. మానుకోట నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, చుక్కల ఉదయ్ చందర్ బండి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- శంకర్ నాయక్ సతీమణి సీతామాలక్ష్మి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామాలక్ష్మి, ఎన్నికల ఇంచార్జ్ హరీష్ నాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రచారం నిర్వహించేందుకు ఆమె రాగ, గులాబీ శ్రేణులు గ్రామస్తులు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె శంకర్ నాయక్ గెలుపు కోరుతూ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో, ముత్యాలమ్మ గుడిలో పూజలు నిర్వహించి గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలోని కాంగ్రెస్, బిజెపి పార్టీకి చెందిన వల్లంల మహేందర్, ఇసంపెల్లి సతీష్, నర్సింగ లింగయ్య, గట్టిగొర్ల సోమయ్యకు ఆమె గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, లాలు తండా సర్పంచ్ జాటోత్ రామన్న, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, సీనియర్ నాయకులు సట్ల బిక్షం, కూటి కంటి మధు నవనందుల శ్రీను శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ దార్ల భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు ఇసంపెల్లి మంగ, కొనతం శైలజ, గాడుదుల రాజన్న గుండెబోయిన కుమారస్వామి, బోళ్ళ కొమరయ్య, బొబ్బిలి మల్లారెడ్డి, గౌడ సంఘ అధ్యక్షుడు ఉమాగాని మల్లయ్య, బూర రజిని, గోపందాస్ కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఇర్సులపురంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలకు ఇంటింటికి ప్రచారం చేయాలని, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తమ్ముడు కాంగ్రెస్ యువ నాయకులు కోరం సురేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగుల అన్నపూర్ణ రాకేష్, సనప సోమేశ్, రాసమల్ల నాగేశ్వర రావు, గ్రామాధ్యక్షుడు కేస నిరంజన్, మాజీ సర్పంచ్ శేఖర్, యెట్టి నాగేశ్వరరావు, సిలివేరు సత్యనారాయణ, స్వర్గం రాములు, వెంకన్న, సిద్ద బోయిన రవి, సుర్ణపక రంగయ్య, సీతారాములు, బయ్య శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం నవంబర్ 03, 2023

రూ.10 లక్షలకు పైబడిన కేసులు ఐటీ శాఖకు కేటాయింపు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రూ.10 లక్షలకు పై బడిన కేసుల వివరాలను ఆదాయపు పన్ను శాఖకు బదిలీ చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సీజింగ్ కమిటీ సభ్యులతో ఎన్నికల నిర్వహణలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా సీజింగ్, రిలీజింగ్ చేసిన సొమ్ము (కేసుల) వివరాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు రూ.2 కోట్ల 47 లక్షల విలువ గల 48 కేసులను బుక్ చేశామని, వాటిలో ఎన్నికల నియమావళి ప్రకారం 47 కేసులను పరిష్కరించామని, ఒక కేసును ఆదాయపు శాఖ పరిధిలో ఉందని తెలిపారు. పట్టుబడిన సొమ్ము వివరాలను (కేసులను) త్వరితగతిన పరిష్కరించాలని, తమ పరిధిలో లేని వాటిని సంబంధిత శాఖలకు పంపాలని సీజింగ్ కమిటీ రోజువారి విధుల వివరాలను పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డిసిపి సీతారాం, సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, సీజింగ్, నోడల్ అధికారులు, జెడ్పీ సిఇఓ అనిల్ కుమార్, డిసిఓ రాజేందర్‌రెడ్డి, టిడిఓ నర్సింహారెడ్డి, కలెక్టరేట్ ఎ.ఒ.రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.



బీఆర్ఎస్ వస్తేనే సంక్షేమ పాలన

- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ వస్తేనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గెలిపించుకుందామని బీఆర్ఎస్ ఘనపూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు.గురువారం రఘునాథపల్లి మండలం కోడూరు, రామన్నగూడెం, కన్నాయపల్లి, గబ్బట గ్రామాల్లో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతీ ఒక్కరు మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే గుర్తింపు పొందే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. తన రాజకీయ జీవితంలోఎక్కడ కూడా తప్పు చేయలేదని... ఏ ఒక్క పోలీస్ కేసు లేదని అని అన్నారు. స్టేషన్ గన్‌పూర్‌లో ఈసారి ఖచ్చితంగా గులాబీ జెండా రెపరెపలాడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మాజీ ఎంపిపి వై.కుమార్ గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ, అధ్యక్షులు వరాల రమేష్ యాదవ్, పోకల శివకుమార్ గుప్తా, నామాల బుచ్చయ్య గౌడ్, శ్రవణ్ కుమార్ లోనే, వడ్లకొండ శివ గౌడ్, మట్లపల్లి సునీత, తిపారపు మమత, తిప్పారపు రమ్య, కందుకూరి ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మహిళా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలు గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను, ఇస్తున్న హామీలను వివరించారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్యతో పాటు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, సిద్దెంకి సర్పంచ్ సుంకరి నిర్మల, జనగామ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, ముని బేగం, కూకట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బోతలపర్రే, అంకుషపురం, సోలిపుర్, గ్రామాలలో ప్యాక్స్ నర్మెట్ట వారి ఆధ్యర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాక్స్ అసిస్టెంట్ రిజిస్టర్ ఎండి ముజమిల్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకటయ్య, ఏఈఓ రేష్మ, మల్లయ్య, శివ కుమార్, రైతులు పాల్గొన్నారు.

పెంబర్తిని హస్తకళా క్షేత్రంగా అభివృద్ధి చేస్తా

- రాష్ట్రాన్ని అర్రాసు పెట్టేది కాంగ్రెస్
- సంక్షేమ పథకాలు అమలు చేసేది బీఆర్ఎస్
- గ్రామాల్లో పల్లా విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ



పెంబర్తి గ్రామాన్ని హస్తకళ క్షేత్రంగా అభివృద్ధి చేస్తానని తనను ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు.గురువారం జనగామ మండలంలోని పెంబర్తి ఎల్లంలసిద్దంకి తదితర గ్రామాల్లో పల్లా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెంబర్తి గ్రామంలో పల్లా రాజేశ్వర్ రెడ్డికి డోలు,చప్పులతో స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఊరేగింపుగా కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంనిర్వహించారు.గత రెండుసార్లు టిఆర్ఎస్ పార్టీని ఆదరించిన మాదిరిగానే ఈసారి కూడా తనను ఆదరించి ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జనగామ నియోజకవర్గంలోని పెంబర్తి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని,దాన్ని మరింతగా పటిష్టం చేసి హస్తకళాక్షేత్రంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తప్పకుండా చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ఎల్లంలగ్రామంలో చేనేత కార్మికుల మగ్గాలను సందర్శించి నేత కార్మికులతో మాట్లాడారు. ప్రతీ ఊరిలో హనుమంతుడి విగ్రహం ఉన్నట్లుగానే ఊరూరా కేసీఆర్ సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. ఈమధ్య కాంగ్రెస్ వాళ్లు కల్ల బొల్లి మాటలు చెబుతున్నారని వాటిని నమ్మొద్దు అన్నారు. కాంగ్రెస్ వాళ్ల రాష్ట్రాన్ని అర్రాసపెడతారని టిఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తారన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో నిర్మాణం చేసుకుంటున్న క్రీడా ప్రాంగణాలను సొంత డబ్బులు పెట్టి అభివృద్ధి చేస్తానని అన్నారు. త్వరలోనే డబల్ బెడ్ రూమ్‌ల మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకుంటామన్నారు. మన ఊరి మనబడి కార్యక్రమంలో పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రజారోగ్యం కోసం గ్రామాల్లో పల్లె దవాఖానలను తీసుకొచ్చే బాధ్యత నాదని అభ్యర్థి పల్లా అన్నారు. పద్మశాలీల కోసం చేనేత బీమాతో పాటు రంగు, రసాయనాలను 50 శాతం సబ్సిడీ కింద ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. జనగామకు వచ్చిన దళిత బంధు పథకాన్ని మరో రెండింతలుగా తీసుకువచ్చే బాధ్యత నాదన్నారు. నిరుద్యోగులున్న ఈ ప్రాంతాన్ని నిరుద్యోగ నిర్మూలన కోసం ఇండస్ట్రీని నెలకొల్పుకుంటామని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఫామ్ ఆయిల్, రైస్ ఇండస్ట్రీ, ఐటి హబ్‌ను తెచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. నర్సింగ్ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాల్దే సిద్ధి లింగం, మాజీ జెడ్పిటిసి,మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దే విజయ, ప్రజా ప్రతినిధులు ఆంజనేయులు, సుజాత, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర
- గ్రామాల్లో జోరుగా సాగుతున్న ప్రచారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. గురువారం చిలుపూర్ మండలంలోని శ్రీపతిపల్లి, లింగంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. అనంతరం రచ్చబండ ఏర్పాటుతో ప్రజల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరేయడం ఖాయమన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. కుటుంబ పాలన, ధనార్జన ధ్యేయంగా పాలన సాగించారని, ప్రజా సంపదను కొల్లగొట్టారని దుయ్యబట్టారు. స్థానికేతరులు వస్తే దోపిడీ తప్ప అభివృద్ధి జరగదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ. 2 లక్షల ఋణమాఫీతో పాటుగా విద్యకు పెద్దపీట వేయనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే, పథకాలు బంద్ అవుతాయనే మాటలు ప్రజలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు.అనంతరం కాంగ్రెస్‌లో చేరిన వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దుదిపాల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సురేష్, డైరెక్టర్ చింత ఎల్లయ్య, మహేందర్, లవన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నియోజకవర్గంలోని నర్మెట మండలం వెల్దెండ గ్రామానికి చెందిన టిడిపి, బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మందికి పైగా ప్రతాప్‌రెడ్డి సమక్షంలో గురువారం డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మ రవీందర్‌రెడ్డి, రావుల గోవిందారెడ్డి, టిఆర్ఎస్‌కు చెందిన బొడ్డు అంజనేయులు, గుండెల్లి హన్మంతారెడ్డి, బిజెపికి చెందిన కాసర్ల యాకయ్య, దొండ కాయల రాజు, అల్లపు నర్సింహులు, ఎల్లురి మధు, పాతూరి శ్రీను, బండ రాజు, పంతంగి కుమార్, అల్లెపు మల్లేశం, రామస్వామి, మంద హన్మంతారెడ్డి, వార్డు సభ్యులు కళ్యాణం రమేష్, కాసర్ల రాజు, గొలకొండ ప్రవీన్, దామెర శ్రీను తదతరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

లింగంపల్లి నుండి...

అలాగే బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామం నుండి 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి డిసిసి కార్యాలయంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ కండావాలు కప్పి ఆహ్వానించారు. అన్నెబోయిన యాదగిరి, నరహరి, నర్సింహులు, రమేష్, ప్రవీణ్, భాస్కర్, మల్లారెడ్డి, కిష్టయ్య, రమేష్, శ్రీను, కనకయ్య పొన్నాల యాదయ్య, తరిగొప్పుల నవీన్ తదతరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకలు విద్యానాథ్, పరశురాములు, కుందన మల్లేశం, చిన్న సత్తయ్య, తిరుపతిరెడ్డి తదతరులు పాల్గొన్నారు.



కార్యకర్తల అభిప్రాయం మేరకు పోటీలో ఉంటా

- కాంగ్రెస్ పార్టీ రెబల్‌గా నామినేషన్ వేస్తా : డాక్టర్ కృష్ణ

నవతెలంగాణ-రఘునాథపల్లి



స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం మేరకు పోటీలో ఉంటున్నానని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బోల్లపల్లి కృష్ణ తెలిపారు. గురువారం రఘునాథపల్లి మండలం కోమళ్ళ గ్రామంలో ఏడుమండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో అభిప్రాయ సేకరణ, ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు మాట్లాడుతూ నిత్యం అందుబాటులో ఉండే యువ నాయకుడు డాక్టర్ కృష్ణ ఈసారి పోటీ చేయాలని కోరారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు బేతి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కోసం కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి పార్టీ కార్యక్రమాలు నిర్వహించిన కృష్ణ సేవలను పార్టీ గుర్తించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, ఇప్పటివరకు కనీసం ఫోన్ కూడా చేయడం లేదని, పని చేసే వారికి గుర్తింపు లేదని కృష్ణకు మద్దతు తెలిపారు. ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు ఐక్యతతో కృష్ణకు మద్దతుగా ఉన్నామని, కాంగ్రెస్ పెద్దలు ఇప్పటికైనా గమనించి ఇక్కడ పార్టీని బతికించాలని లేకపోతే కృష్ణచే ఇండిపెండెంట్‌గా పోటీ చేపిస్తామని తెలిపారు. డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సొంత ఖర్చులతో పార్టీని బతికించడం జరిగిందని, పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు 24 గంటలు పని చేశానని, అయినా కూడా తన సేవలను గుర్తించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల మాజీ జెడ్పిటిసి సదయ్య గౌడ్, అయ్యప్ప శ్రీనివాస్ గౌడ్, సంపత్, తిరుపతి, పార్టీ ముఖ్య నేతలు సుమారు 300 మంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం నవంబర్ 03, 2023

గండ్ర సత్తన్న సమక్షంలో భారీ చేరికలు..

- పార్టీలో చేరిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో భారీ చేరికలు జరుగుతున్నాయి. గురువారం చెల్పూరు మాజీ సర్పంచ్ కొత్త పద్మా వెంకన్న, గణపురం మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ మాజీ అధ్యక్షుడు గుజ్జ గంగాధర్‌రావు ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. గణపురం మండలం ధర్మారావుపేట గ్రామ మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడు బాపని సాంబయ్య ముఖ్య కార్యకర్తలు బొల్లెపల్లి రాజు. ఆకుల రాజు బండారి శంకర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ ఒనపాకల రాజేంద్రప్రసాద్, చెల్పూర్ న్యూ కాకతీయ ఆటో యూనియన్ కోశాధికారి జూకంటి దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ గడ్డం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కోరె సదానందంలతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడిఏ



పేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. గురువారం మండలంలోని రొయ్యూర్, శంకరాజుపల్లి, చెల్పాక, అల్లంవారిఘణపురం గ్రామాల్లో ఇం టింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. గుండా, రౌడీ రాజకీయాలకు అడ్డాగా మారింది కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవాచేశారు. తమ నాన్న ప్రభాకరన్న పోడు భూములకు పట్టాల కోసం కృషి చేశాడని, కేసీఆర్ పోడు పట్టాలు ఇచ్చి ఆదుకున్నాడన్నారు. రైతు బంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు ప్రవేశపెట్టి సామాన్యునికి భరోసాగా కేసీఆర్ నిలిచారన్నారు. కార్యక్రమంలో రోడ్లు, భవనాల చైర్మన్ మండల ఇంచార్జి మెట్టు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్, జడ్పీ కో అప్షన్ మెంబర్ వలియాబీసలీం, ఎంపీపీ అంతటి విజయనాగరాజు, ఎంపిటీసీలు జాడి లక్ష్మి నారాయణ, కోట నర్సింహులు, సర్పంచ్‌లు జెట్టి ఈశ్వర్, అనుముల శకుంతల, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్ర నాయకులు కార్యకర్తలు, జూకల్ గ్రామంలోని బీజేఏ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు ఆ పార్టీలను వీడి భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. గురువారం మండల కేంద్రంలో వారిని ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరి అభివద్ధికి బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అభివద్ధికి పట్టం కట్టాలని తెలిపారు. చిట్యాల కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర రఘుగౌడ్, ఆముదాలపెల్లి శ్రీనివాస్ నేపాలి రాకేష్ బండి రాజు గాజర్ల మల్లేశం గాజర్ల అఖిల్ గుండా వెంకటేష్ గోల్కొండ అజయ్ చిలుముల అజయ్ చారి, రమేష్ ఎండి సాజిత్‌లు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి, ఎంపీటీసీ కట్కూరు పద్మా నరేందర్, మండల యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, బుర్ర రాజు పార్టీలో చేరినట్లు తెలిపారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం...

నవతెలంగాణ -తాడ్వాయి



గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండ లంలోని మేడారం, రెడ్డిగూడెం, కాలనీలలో కాంగ్రెస్ పార్టీ ములు గు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ సూచనల మేరకు, పిఏసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా వెంకట్రాంరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనిల్, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ, ఆరు గ్యారెంటీ హామీ లను, పథకాలపై విస్తత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మేడారం ఉపసర్పంచ్ గడిగ సంధ్యారాణి, నాయకులు ఆలకుంట రమేష్ పోలెబోయిన రాంబాబు, కాక కిరణ్, తీగల శ్రీనివాస్, గాదె కుమారస్వామి, సిద్దబోయిన సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి : ఎమ్మెల్యే గండ్ర

- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-రేగొండ



పనిచేసే ప్రభుత్వానికి, పార్టీలకు ప్రజలు పట్టం కట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆర్.జి తండ, జూబ్లీ నగర్, నారాయణ పూర్, తిరుమలగిరి, రేగొండ, దమ్మన్న పేట, రూపిరెడ్డి పల్లి గ్రామాలలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వెంకట రమణారెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందేలా కచేస్తున్నారని అన్నారు. దళిత గిరిజనులకు ప్రభుత్వం పెద్దపీట వేసి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సీట్లు అమ్ముకుంటున్నారని వాళ్లకు అధికారమిస్తే రాష్ట్రాన్ని కూడా మార్కెట్లో పెట్టి అమ్ముకుంటారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న బీజేపీ నేతలు తెలంగాణకు ఏం చేశారని, ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌కి మూడోసారి ముచ్చటగా అధికారమిస్తే తెలంగాణకు బంగారు బాటలు వేస్తారని అన్నారు. 60 ఏళ్లలో జరగని సంక్షేమం 9 ఏళ్లలో చేసి చూపించి దేశంలోనే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దామని అన్నారు. అధికారంలోకి వస్తే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, నెలకు సౌభాగ్య లక్ష్మి కింద 3000 రూపాయలు అందిస్తామని తెలిపారు. అన్నపూర్ణ పథకం కింద ఒక్కరికి ఆరు కీలల చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మహేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీం, మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, కుందూరు విద్యాసాగర్ రెడ్డి, పున్నం రవి, కోల్గురి రాజేశ్వర్ రావు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-చిట్యాల



భూపాలపల్లి నియోజకవర్గంలో గులాబీ జెండా గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని ముచినపర్తి, చల్లగరిగ, జూకల్ , తిరుమలాపూర్, గ్రామాలలో కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ ప్రాంతాన్ని అనేక రంగాలుగా అభివృద్ధి పరిచామని తెలిపారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో గండ్ర వెంకట రమణారెడ్డి గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వాలకు తెలంగాణ ప్రభుత్వానికి తేడాను ప్రజలకు వివరించి అభివృద్ధికి ఓటు వేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి అవసరమని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే మరింత ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా జూకల్ గ్రామంలో పలువురు మహిళా కార్యకర్తలని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల పార్టీ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రవీందర్రావు ప్రచార కమిటీ నాయకులు పిట్ట సురేష్ దేవేందర్ శ్రీను నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ల బినామి పోచంపల్లి

- టీపీసీసి సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి



నవతెలంగాణ- ములుగు

కేసీఆర్, కేటీఆర్‌ల బినామి పోచంపల్లి అని టీపీసీసి సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి ఆరోపించారు. అధికార బీఆర్ఎస్ నేతల డబ్బులు ములుగు నియోజకవర్గంలో ఎన్ఎస్ఆర్ పాల డబ్బాల్లో సరఫరా చేరవేస్తున్నారని ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా మల్లాది రాంరెడ్డి హాజరై మాట్లాడారు. పోచంపల్లి కి సీతక్క గురించి, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు. అక్రమ ఆస్తుల కోసం నయీంని చంపించి హత్యా రాజకీయాలు చేసింది బిఆర్ఎస్ అన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ములుగు జిల్లా కోసం పోరాటం చేసింది సీతక్క అన్నారు.పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ములుగు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గరిపెట్టినా కాంగ్రెస్ పార్టీలోకి తండోపతండాలుగా చేరుతుంటే బీఆర్ఎస్ ఓర్చుకోలేకపోతోందన్నారు. ములుగు బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద నమ్మకం లేకనే హైదరాబాద్ నుండి ఇన్‌చార్జులను దింపుతున్నారని అన్నారు. బిఆర్ఎస్‌ను స్థానిక నాయకులకు వీడి కాంగ్రెస్‌లో చేరాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బిక్షపతి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది : అశోక్

బిఆర్ఎస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, బీఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన సీతక్క గెలుపును ఆపలేరని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలిపారు. పక్క నియోజకవర్గం నుండి వచ్చిన నాయకులు మాపై పెత్తనం ఎంటని బీఆర్ఎస్ నాయకులు బాధపడుతున్నారని, గడిచిన 10 యేండ్ల కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనొడు ఇప్పుడు క్రికెట్,వాలి బాల్ కిట్లు ఇస్తున్నారన్నారు. జిల్లా కేంద్రం లోని లీల గార్డెన్‌లో యువకులకు కిట్లు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. నిత్యం ప్రజా సేవ చేస్తున్న సీతక్కను భారీ మెజార్టీ తో ప్రజలే గెలిపిస్తారన్నారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

శుక్రవారం | నవంబర్ 03, 2023

తాడ్వాయి పోలీసులతో కలిసి డీఎస్పీ ఫుట్ పెట్రోలింగ్



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బయ్యక్కపేట్, కాల్వపల్లి గ్రామాలలో గురువారం ఉదయం ములుగు డిఎస్పీ ఎన్ రవీందర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, పస్రా సిఐ శంకర్ ల తో కలిసి, స్థానికులతో నడుచుకుంటూ, సంభాషించుకుంటూ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ మాట్లాడుతూ నేరాలను అరికట్టడానికి ఫుడ్ పెట్రోలింగ్ ను పునరుద్ధరించినట్లు తెలిపారు. అంతేకాకుండా పౌరులలో భద్రతాభావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఏసి వర్గీష్, సివిల్ సీఆర్పీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి/మహదేవపూర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు, పారా మిలటరీ బలగాలు అప్రమత్తంగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం కాళేశ్వరం పోలిస్‌స్టేషన్‌తోపాటు సీఆర్పీఎఫ్ క్యాంపును, అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌ను ఓఎస్‌డి అశోక్ కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాటాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అంకితభావంతో , సరిహద్దు పోలీసులతో సమన్వయంతో పనిచే యాలని అన్నారు. మావోయిస్టుల నుంచి ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నగదు, మద్యం పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు దిగవద్దని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. చెక్ పోస్ట్ అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ సీఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్‌రావు, సీఆర్పీఎఫ్ ఎస్ఐ రామకృష్ణ, పోలిసు, సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాకు సమాచారం అందించాలి

- అదనపు కలెక్టర్ డిఎస్ వెంకన్న

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, (ఎంసీఎంసీ)ను అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) డిఎస్ వెంకన్న గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందించాలని సూచించారు. జిల్లాస్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి)ఏర్పాటు చేశామన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందిస్తామని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, నిబంధనలు అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ రఫిక్, ఎంసిఎంసి విభాగం సిబ్బంది, ఎస్ సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ ఎస్ భవిత, సీనియర్ అసిస్టెంట్ సురేష్, శ్రీనివాస్, ఫిరోజ్ పాషా, బి వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీని 'రాహుల్‌గాంధీ' సందర్శన

- నాయకులను అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-మహదేవపూర్



మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌ను పరిశీలించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాహుల్ గాంధీ వెంట .ఏఐసీసీ సెక్రెటరీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. కుంగిన పిల్లర్ల పరిశీలన తర్వాత హెలికాప్టర్అప్టర్ నుంచి మేడిగడ్డ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. కాగా మేడిగడ్డ బ్యా రేజీ సందర్శనకు నాయకులు, కార్యర్తలు భారీ ఎత్తున తరలిరావడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఎవరూ రాకుండా రహదారులను పోలీసులు మూసేశారు. దీంతో బ్యారికేడ్లను తోసుకుంటూ కార్యకర్తలు దూసుకొచ్చారు. ఈ నేపథ్యంలో



పోలీసులకు, కార్యకర్తలకు వాగ్వాదం చోటుచేసుకుంది. కాంగ్రెస్ కార్యకర్త లను పోలీసులు చెదరగొట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చే సారు. ప్రాజెక్టు సందర్శనకు పోలీసులు అ నుమతించకపోవడంతో పోలీసులకు, ప్రజలకు మధ్య తోపులాట జరిగింది. పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డగించినప్పటికీ నాయకులు, ప్రజలు మేడిగడ్డ ప్రాజెక్టు గేటు వద్దకు వెళ్లగా సీఆర్పీఎఫ్ ప్రత్యేక పోలీస్ బలగాలు ప్రాజెక్టు దగ్గరికి వెళ్లకుండా నిలువరించారు.

సీతక్క గెలుపునకు కృషి చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-ములుగు

ప్రతి యువకుడు చిత్తశుద్ధితో పని చేసి సీతక్క గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా యువజన నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా అశోక్ హాజరై మాట్లాడారు. యూత్ నాయకులందరూ ఐక్యతతో ఉంటూ యువత భవిష్యత్తుని నాశనం చేసిన కేసీఆర్‌ను గద్దె దించేదాక పోరాటం చేయాలని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే మన కొలువులు మనం సాధించుకుందామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం యువత పోరాటాలు చేస్తే పదవులు అనుభవించేది మాత్రం కల్వకుంట్ల కుటుంబం అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, టీఎస్పీఎస్సిని ప్రక్షాళన చేసి మరోసారి పేపర్ లీక్ లేకుండా శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. యువ వికాసం ద్వార విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, ఉన్నత చదువులకు 5లక్షల రూపాయలు అందిస్తాం అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు పెన్షన్ అందిస్తామని, ఎస్, ఎస్టీ, బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఎలక్ట్రిక్ స్కూటీ అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేసి సీతక్క ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు

ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరందుకుంది. ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాడ వాడల ఇంటింటికి చేరవేస్తూ ప్రజలు ఆకర్షితులయ్యే విధంగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు టౌన్ అధ్యక్షులు చింతల బిక్షపతి ఆధ్వర్యంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎంపిటిసి మావురపు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రాజు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లావుల అశోక్, వాడు సభ్యులు అజయ్, మైనార్టీ నేతలు కుద్బుద్దిన్, వలి పాషా, మరి కొంతమందితో కలిసి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ములుగు నియోజకవర్గంలో గెలిచేది సీతక్కేనని తెలిపారు. నేటికీ రైతుల రుణమాఫీ చేయలేదని, ధాన్యం పండించిన రైతులను దళారులు చేతుల్లో పెట్టి కష్టపడి పండించిన పంటను కోతులతో రైతులను నట్టేట ముంచారని తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో సీతక్కని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

వెంకటాపూర్‌లో దూసుకుపోతున్న కాంగ్రెస్

వెంకటాపూర్ మండలంలో ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రచారం దూసుకుపోతూ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని తిమ్మాపూర్ గ్రామకిసాన్ సెల్ అధ్యక్షులు జినుక రాజయ్య, గ్రామకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డ్యాగల భద్రయ్య తెలిపారు. గురువారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గారంటీ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించడమే కాకుండ రాష్ట్రం లోను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సీనియర్ నాయకులు డ్యాగల భద్రయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు ఒద్దుల భీమన్న, నాయకులు బండి బిక్షపతి,జినుక సుదర్శన్, తదితరులుపాల్గొన్నారు.





గోవిందరావుపేటలో కాంగ్రెస్ ప్రచార హోరు

గోవిందరావుపేట :

నామినేషన్లు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రచారం రోజురోజుకు హోరెత్తుతోంది. గురువారం మండలంలోని దుంపల్లిగూడెం, గోవిందరావుపేట, చల్వాయి గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేశారు. చేరికలతో కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహంతో అన్ని పార్టీల కంటే ముందుంది. ఇప్పటికే మండల వ్యాప్తంగా మొదటి దశ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారాన్ని పూర్తి చేసింది. ఇతర పార్టీల నుండి అసంతృప్తి నాయకులను పార్టీలో చేర్పించడంలో నాయకులు సఫలీకతమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీలో చిన్న పెద్ద స్థాయి నాయకులందరినీ కలుపుకొని ఎమ్మెల్యే సీతక్క ఒంటరి పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. ఎస్టీ మహిళ నియోజకవర్గంలో సీతక్కను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ములుగులో సభలు నిర్వహించనున్నారని, ఎంత అధికంగా ఒత్తిడి పెంచితే అంతా అధికంగా ప్రజాబలం పెరుగుతుందన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. అధికారులు కొన్నిచోట్ల అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ ట్రాలీ నుండి పడి బాలుడు మృతి

నవతెలంగాణ-మంగపేట

ట్రాక్టర్ ట్రాలీ నుండి పడి బాలుడు మృతిచెందిన సంఘటన గురువారం మండలంలోని శనిగకుంట క్రాస్ రోడ్ వద్ద జరిగింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వట్టం ముత్తయ్య కుమారుడు మనోజ్ (15) ట్రాక్టర్‌లో బయలుదేరి నరసింహసాగర్ నుండి మల్లూరు వైపు వస్తున్న క్రమంలో శనిగకుంట క్రాస్ రోడ్ బ్రిడ్జి వద్ద ట్రాలీ నుండి కింద పడ్డాడు. ఈ క్రమంలో అదే ట్రాక్టర్ మనోజ్ పై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

ఇద్దరిపై కేసు : ఎస్సై రమేష్

నవతెలంగాణ-చిట్యాల

గుడుంబా స్థావరాలపై దాడి చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు గురువారం మండలంలోని పాసిగడ్డ తండా గ్రామానికి చెందిన లావుడియా రాజు, లావుడియా తిరుపతి మొరంచపల్లి వాగు పక్కన గుడుంబా బట్టిలు పెట్టుతున్నట్లు సమాచారం తెలుసుకొని స్థానిక ఎస్సై జంగిలి రమేష్, సిసిఎస్ ఎస్ఐలు శ్రావణ్, భాస్కరావు ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరి వద్ద 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 900 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది నవీన్ సురేందర్, రవి, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థాన హుండీల లెక్కింపు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం యొక్క హుండీలను గురువారం కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్ ఆధ్వర్యంలో డి అనిల్ కుమార్, ఇన్స్‌పెక్టర్ పర్యవేక్షణలో హుండీలు విప్పి డబ్బులు లెక్కించారు. సదరు హుండీలలో 105 రోజులకు గాను రూ.17,36,636 ఆదాయం, 3 కిలోల 500 గ్రాముల మిశ్రమ వెండి,18 గ్రాముల మిశ్రమ బంగారం వచ్చింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కే.రామ్ రెడ్డి, అడప సమ్మయ్య, కే దేవేందర్, కుంభం పద్మ, సర్ప ంచ్ వి.వసంత.మోహన్ రెడ్డి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్. ప్రసాద్, దేవస్థానం సిబ్బంది, శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి కామారెడ్డి సభ్యులు 139 మంది, శ్రీ ముక్తీశ్వర సేవా సమితి రాగినేడు సభ్యులు 13 మంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 9

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-రేగొండ



బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పట్టెం శంకర్ గురువారం మండల కేంద్రంలో గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా సత్యనారాయణరావు శంకర్ తోపాటు మండల కేంద్రంలోని పదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ మేనిఫెస్టోను గ్రామాల్లోని గడపగడపకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, ఉపసర్పంచ్ గండి తిరుపతి, పొన్నగంటి బ్రహ్మం పత్తి తిరుపతి, కిరణ్ పటేల్, బోయిని వినోద్, సురేందర్ శంకర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





ఓ సిత్రీ మట్టితో సీసీ రోడ్డు

నిర్మాణ పనులు.. నాణ్యత లోపాలు మరిచిన అధికారులు..

అడ్డుకున్న ఎస్సీ కాలనీ వాసులు

నవతెలంగాణ-గణపురం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాసిరకంగా ఓసి త్రీ మట్టితో పనిచేస్తున్నారు. దానికి అధికారులు వత్తాసు పలకడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా పనులు చేస్తున్నాడు. అధికారులు లేకుండానే ఇష్టం వచ్చినట్లు మట్టితో పనులు చేస్తుండడంతో ఎస్సీ కాలనీవాసులు ఆ పనులను అడ్డుకున్న సంఘటన గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం గణపురం మండలం నగరంపల్లె గ్రామానికి రెండు రోడ్లు ఈజీఎస్ కింద మంజూరు అయ్యాయి. ఈ పనులు నగరంపల్లి పల్లె రోడ్డు నుండి హనుమాన్ టెంపుల్ వరకు ఒక రోడ్డు. భూలక్ష్మి నుండి పోశాలు ఇంటి వరకు ఒక రోడ్డు 30 లక్షల రూపాయలతో మంజూరు అయ్యాయి. ఈ పనులు త్వరగా పూర్తి అయ్యేందుకు కాంట్రాక్టర్ ఓసి త్రీ మట్టిని తీసుకువచ్చి పనులు ప్రారంభించాడు. దీంతో గ్రామస్తులు మట్టితో పనులు ఎలా చేస్తావ%శీ%టూ పనులను అడ్డుకున్నారు. పనులు జరిగే వద్ద అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తారు. వాస్తవంగా పి ఆర్ ఏ ఈ లేదా వర్క్ ఇన్స్పెక్టర్ దగ్గర ఉండి పనులు చేయించవలసి ఉండగా వారు ఇటు వైపు కూడా కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారు. ఎన్నికల ముందు తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆ రోడ్డు వేస్తే నెలరోజులు కూడా ఉండదని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ రోడ్లు నాణ్యతతో చేయాలని మంగ సుధాకర్. కండల లక్ష్మణ్. కండల రాము. అవార్డు నెంబర్ మంగ నర్సక్క. డిమాండ్ చేశారు.

మట్టిని తీయించి ఇసుకతో నిర్మిస్తాం: పీఆర్ ఏ ఈ నరేష్

నగరంపల్లె గ్రామంలో 2 సిసి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆ పనుల్లో మట్టి ఉన్నట్లు తమకు ఇప్పుడే సమాచారం అందిందని మట్టిని తీసి వేయించి ఇసుకతో నిర్మిస్తామని తెలిపారు.

ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ

ఆధ్వర్యంలో.. పాఠశాలలో అభివృద్ధి పనులు..

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని వెలుగు గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల క్రీడా మైదానం కోసం రూ.రెండు లక్షల ఇరవై వేల రూపాయలు వెచ్చించి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొరం పోయించి మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీటీ సంస్థ భూపాలపల్లి ఏరియా టీం లీడర్ లక్ష్మయ్య మాట్లాడుతూ మా ఆర్ డి టీ స్వచ్ఛంద సంస్థ ద్వారా చిట్యాల మండల కేంద్రంలోని వెలుగు గురుకుల బాలికల పాఠశాలలో క్రీడాస్థలం కోసం స్థలం ఉన్నప్పటికీ చదనుగా లేకపోవడం రాళ్లు ఉండడం పట్ల విద్యార్థినులకు క్రీడలు ఆడేందుకు అణువుగా లేకపోవడంతో గుర్తించిన మా సంస్థ ఆధ్వర్యంలో రూ.రెండు లక్షల ఇరవై వేల రూపాయలు వెచ్చించి రాళ్లు తీయించి మొరం పోస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ఏరియా బాధ్యులు హనుమంతరావు పద్మ ఆధ్వర్యంలో పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం సంజీవయ్య, సౌజన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





మూసి వేత దిశగా... ఏటా ఒక పాఠశాల ?

ప్రస్తుతం శభాష్ నగర్ పాఠశాల...

ఐదుగురు విద్యార్థులు... ఒక ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన, సమయపాలన పాటించకపోవడం, బడిబాట కార్యక్రమంపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడలో అధికారులు అలసత్వమేమో కానీ మండలంలో ఏటా ఒక పాఠశాల మూతపడుతోంది. ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాటశాలల్లో నాణ్యమైన బోధన అందిస్తామన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. విద్యాశాఖపై కోట్ల ప్రజాసొమ్మును ప్రభుత్వం ఖర్చుచేస్తోంది. కాని ఎక్కడ ఆచరణకు నోచుకోవడం లేదు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం ఒకవైపైతే, మరోవైపు విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల వైపు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలు ఏటా ఒకటి మూత పడుతున్న పరిస్థితి. మండలంలో ఇప్పటికే గట్టుపల్లి, లంబాడీపల్లి, పిఎస్ వెల్మలపల్లి, పిఏజ్ కేశారం పల్లి, పిఎస్ జీఎంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు లేకపోవడంతో మూతపడ్డాయి.ఈ నేపథ్యంలో శభాష్ నగర్ ప్రాథమిక పాఠశాల త్వరలో మూతపడేందుకు సిద్ధంగా ఉంది. ఈపాఠశాలలో మొత్తం ఐదుగురు విద్యార్థులు ఉండగా, ఒక ఉపాధ్యాయుడు ఉన్నారు. ఐదుగురు విద్యార్థుల్లో 5వ తరగతి ముగ్గురు,4వ తరగతి ఒక్కరు, 2వ తరగతి ఒక్కరు చదువుతున్నారు. ఉన్న ఒక ఉపాధ్యాయుడు గురువారం ఉదయం 9 దాటినా పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థులు బోధన కోసం ఎదురుచూస్తున్నారు. ఆసారు ఎప్పుడూ ఇంతే ఆలస్యంగా వస్తారని విద్యార్థులే బహిరంగంగా చెప్పడం గమనార్హం.



బీఆర్ఎస్ మహిళా


మండల అధికార ప్రతినిధిగా రజిని నియామకం

నవతెలంగాణ- కాటారం

బీఆర్ఎస్ పార్టీ కాటారం మండలం మహిళా అధికార ప్రతినిధిగా బొల్ల రజినిని నియమించినట్లు మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్, మండల అధ్యక్షులు తోట జనార్ధన్, మహిళ అధ్యక్షురాలు రత్న సౌజన్యరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజకవర్గంలో పుట్ట మధు గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

నేటి నుంచే నామినేషన్లు.. ముహూర్తాలు చూసుకుంటున్న అభ్యర్థులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



తెలంగాణ అసెంబ్లీ సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే వెలువడడంతో ప్రవర్తన నియమావళి అమ లవుతోంది. ఇక కీలకమైన నామినేషన్ల దాఖలాల ఘట్టం శుక్ర వారం నుంచే ప్రార ంభం కానుంది. ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈనెల 10 వరకు నామినేషన్లు దాఖలాలు వేసేందుకు గడువు ఉంది. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన, 15వ తేదీ వరకు ఉపసంహరణ ప్రక్రియ నిర్వహిం చనున్నారు. ఈ నెల 28 వరకు మాత్రమే ప్రచారానికి అవకాశం ఉంది. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇప్పటికే టికెట్లు ఖరారు చేయడంతో అభ్యర్థుల నామినేషన్ల దాఖలాలు చేసేందుకు సుముహూర్తాలు ఖరారు చేయించు కుంటున్నట్లుగా తెలుస్తోంది. నామి నేషన్ దాఖలాలు, ఇతర రోజుల్లో అదనపు నామినేషన్ సెట్లను దాఖ లాలు వేసేందుకు రంగం సిద్ధం చేసు కున్నట్లుగా సమా చారం. నామి నేషన్లు మంథని ఆర్డీఓ కార్యా లయంలో దాఖలాలు చేసు న్నారు.

ప్రభుత్వంలో ఉండి పనిచేస్తామనే అభ్యర్థికే ఓటు వేయండి.. మంథనిని అభివృధి చేసుకోండి







నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో గురువారం దుబ్బగూడెం, తస్సర్ కాలనీలో ఇంటింటికీ కేసిఆర్ మ్యానిఫెస్టో, ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు కారు గుర్తుకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వంలో ఉండి పనిచేస్తామనే అభ్యర్థి పుట్ట మధు కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మా ప్రభుత్వం లేదు మేం పనిచేయలేమని చెప్పే నాయకుని ఊర్లలోకి వచ్చినప్పుడు సూటిగా ప్రశ్నించాలని, మా ఓట్లతో గెలిచి ప్రజలను పట్టించుకోని సదరు నాయకునికి ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని అడగాలన్నారు. మన బతుకులు మారాలంటే పుట్ట మధన్న లాంటి నాయకుడిని కాపాడుకోవాలని, 30 ఎండ్లు అయినా పుట్ట మధన్న లాంటి నాయకుని మనం చూడలేమన్నారు. పుట్ట మధు ను సాదుకుందామా? చంపుకుందామా?మనమే ఆలోచించి ఓటు వేయాలని, మంథనిని మరింత అభివృధి చేసుకోవాలన్నారు. పుట్ట మధు చేతిలో కాంగ్రెస్ ఓటమి ఖాయమైందని,తెలుసుకొని చేసేది ఏమీ లేక కాళేశ్వరం ప్రాజెక్ట్ పై గ్లోబల్ ప్రచారం మొదలుపెట్టింది నిజం కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలీ, బీఆర్ఎస్ మం డల యూత్ అధ్యక్షులు ఆలీం ఖాన్, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, వార్డు సభ్యులు సిరంగి రవీందర్‌తో పాటు పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, పుట్ట మధు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తోనే ప్రజా సంక్షేమం..ఇంటింటా ప్రచారం

మల్హర్ రావు:

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం ప్రచారంలో భాగంగా మండలంలోమల్లారం,చిన్నతూండ్ల,తాడిచెర్ల గ్రామాల్లో కెసిఆర్ ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిపేస్టో ఇకటింటా ప్రచారం విస్తతంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవుతాయన్నారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎవరూ చేయలేని సాహసం చేశారని,కరోనాతో చనిపోయిన వారికి దగ్గరుండి అంత్యక్రియలు చేసిన చరిత్ర పుట్టదన్నారు.మంథని గడ్డపై గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,పీఏసిఎస్ చైర్మన్ రామారావు,యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్,సర్పంచ్ పులిగంటి మమత నర్సయ్య, బూడిద సదానందం,మల్లేష్, మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీపురం లో..

గోవిందరావుపేట:

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల కొమురయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మేనిఫెస్టోను ఓటర్లకు వినిపిస్తూ ప్రచారం కొనసాగించారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి తెలుపుతూ ప్రతి ఇంటికి అందిన సంక్షేమ పథకాల వివరిస్తూ అభివద్ధి చెందాలంటే ములుగు నియోజకవర్గంలో మన బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకే మనం ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి వాగా, మండల ఉపాధ్యక్షులు జి రామకష్ణ, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్, సీనియర్ నాయకులు బోదబోయిన ముత్తయ్య, జి రమేష్,ఈక రామారావు, జి సాంబయ్య టీ సమ్మయ్య,రామకష్ణ, గ్రామ ప్రజలు యూత్ వారియర్స్ పార్టీ సైనికులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాళేశ్వరంలో..

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో ఉపసర్పంచ్ ఆరుట్ల పవన్, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు లేతకారి ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ మానీపెస్టో వివరిస్తూ పుట్ట మధన్న గెలుపే లక్ష్యంగా పనిచేయ్యాలని . కెసిఆర్ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పుట్ట మదన్న అభివృద్ధి పనులు వివరిస్తూ అవగాహన కల్పిస్తూ పుట్ట మధు అన్న గెలుపే లక్ష్యంగా గా పని చేయాలన్నారు.

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం





నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పేద ప్రజల మలుపు తిరుగుతోందని మం డల కాంగ్రెస్ నాయకులు అన్నారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం మండలంలోని మల్లారం, నాచారం, రుద్రారం, తాడిచెర్ల, ఎడ్లపల్లి గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఆరు గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మలహల్ రావు, మాజీ ఎంపిపి ఇస్నపు రవి, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్ , సర్పంచ్ జనగామ స్వరూప బాపు, ఉప సర్పంచ్ దరావత్ శారదా రవి, నాయకులు జంగిడి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, జంగిడి సమ్మయ్య, బండి స్వామి, బండి సుధాకర్, భోగే మల్లయ్య, కేశారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, చిగురు సదయ్య, కస్తూరి రవి, ఓర్రె రాజైలు, గాజు రమా శ్రీనివాస్, రాజునాయక్, రూపేస్ రావు, లింగన్నపేట శ్రీధర్,రమేష్, లింగయ్య లు పాల్గొన్నారు.

రాహుల్ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

మల్హర్‌రావు:

కాళేశ్వరంలోని మెడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లను సందర్శించి మహిళ సద స్సులో పాల్గొన్న జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు మండలం నుంచి ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, కొండంపేట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగ రాణి లక్ష్మినారాయణ, మంథని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి నస్పూరి నాగరాజు తోపాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తది తరులు పాల్గొన్నారు.

పొద్దంతా కోతులు.. రాత్రివేళల్లో అడవి పందులతో పంటలు ధ్వంసం..

ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్ రావు



ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నోట్లొకొచ్చిన సమయంలో పొద్దంతా కోతులు, రాత్రివేళల్లో అడవిపందులు వరి, పత్తి పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా రుద్రారం, తాడిచెర్ల, పెద్దతూండ్ల, నాచారం, ఆన్‌సాన్ పల్లి, మల్లంపల్లి, ఎడ్లపల్లి గ్రామాల్లో అటవీ జంతువుల తాకిడి ఎక్కువగా ఉండటంతో పంటల రక్షణ కోసం రైతులు పాత చీరలు, వైర్లు, రాత్రివేళల్లో మైక్ లు తదితర రక్షణ చర్యలు చేపట్టిన లాభం లేదని వాపోతున్నారు. పొద్దంతా కోతులు పత్తి కాయలు, వరి కొలుసులు ధ్వంసం చేస్తుంటే, రాత్రివేళల్లో అడవిపందులు పంటలను పనికిరాకుండా ధ్వంసం చేస్తున్నట్లుగా పేర్కొంటున్నారు. ఒక ఎకరానికి వరి పంట మొదటి నుంచి కోతకు వచ్చే వరకు రూ.20 వేలు, పత్తి రూ.25 వేలు పెట్టుబడులు పెడితే అడవీ జంతువుల తాకిడితో పెట్టిన పెట్టుబడులు వచ్చేలా లేవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అడవి జంతువుల తాకిడి నుంచి పంటలను కాపాడేలా చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఆకుల రవీందర్ పాడి గేదే గురువారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. ధర్మ రావు పేట గ్రామం నుండి మోరంచ వాగు వెంట మేత కోసం వెళ్ళిన పాడి గేదె కు కింద పడి ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.40 వేలకు పైగా ఉంటుందని బాధిత రైతు ఆకుల రవీందర్ తెలిపారు.

నేడు పెద్దంపేట, సూరారం

సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

నేడు(శుక్రవారం) 33 కేవీ లైన్ మరమ్మత్తుల దష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట, సూరారం సబ్‌స్టేషన్ల పరిధి లోని విద్యుత్ వినియోగదారులకి అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకై పూజలు



నవతెలంగాణ-మంగపేట

మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోరుతూ ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ గురువారం మండలంలోని ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. కొమటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ క్లస్టర్ ఇంచార్జి మార్పుల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మీ నారాయణ కోమటిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించి నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకుపోమేగాక గెలుపుతో కారు జోరు చూపిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ఈనెల చివరి వరకు నూరు శాతం

ఇంటి పన్నులు వసూలు చేయాలి: డీఎల్‌పీవో స్వరూపారాణి



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలో ఈ నెల నవంబర్ చివరి వరకు నూరు శాతం ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు చేయాలని డీఎల్‌పీవో స్వరూప రాణి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు పాటించుకుంటూ, ప్రతి గ్రామ పంచాయతీకి వందకు వందశాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా కృషి చేస్తూ, వివిధ గ్రామాల్లో ఉన్న పంచాయతీ రికార్డ్స్, విలేజ్ పార్క్స్, స్మశాన వాటికలు, సిగ్రేషన్ షెడ్స్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్, ఎంపీఓ శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. వర్గీకరణ ధ్యేయంగా రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న హైదరాబాదులోని పేరేడ్ గ్రౌండ్లో జరగబోయే విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి మండల కేంద్రంలో ని గ్రామాలు అత్యధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు హైదరాబాద్కు తరలి వెళ్లే విధంగా కృషి చేస్తామని మందకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని ఎస్సి, ఎస్సీ ఉపకులాలను భారీ సంఖ్యలో తరలి వెళ్లే విధంగా కృషి చేస్తామని మంథని చిరంజీవి పేర్కొన్నారు.

సునీల్‌రెడ్డికి టికెట్ కేటాయించడంపై హర్షం

నవతెలంగాణ-కాటారం

భారతీయ జనతా పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ను చంద్రుపట్ల సునీల్ రెడ్డికి కేటాయించడం పట్ల బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కాటారం మండల కేంద్రంలో బాణాసంచాను పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేసి సునీల్ రెడ్డి కి బిజెపి టికెట్ రాకుండా అడ్డుకున్న ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకునే విధంగా భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం నమ్ముకున్న నాయకునికి అండగా నిలిచిందని భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సునీల్ రెడ్డి టికెట్ కేటాయించడం భారతీయ జనతా పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనంమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల ఇన్చార్జి ఎడ్ల సదాశివ్, చింతకాని ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పర్తిరెడ్డి హనుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంటా అంకయ్య, పూసల రాజేంద్రప్రసాద్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శకినారం శ్రీహరి, మండల కార్యదర్శి బొంతల రవీందర్, బీసుల ఎర్రయ్య, మండల యూత్ అధ్యక్షులు బొడ్డు శివకుమార్, మెరుగు సౌజన్య బూత్ అధ్యక్షులు ఐలి తిరుపతి, మేకల సంపత్, బద్ది రాజయ్య తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఅర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నర్మెట్ట

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారీగా జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. నర్మెట్ట మండల సీనియర్ జర్నలిస్టు కొంపెల్లి భాస్కర్, వైయస్సార్సీపి జిల్లా నాయకుడు కంతి చిరంజీవి ఆధ్వర్యంలో వెల్దండ గ్రామంలో పలు పార్టీల నుండి సుమారు 100 మంది డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నర్మెట్ట తరిగొప్పుల మండలాల కోఆర్డినేటర్ పెద్దిరాజిరెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, సీనియర్ నాయకులు సుధాకర్, వెల్దండ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన అగిరెడ్డి, నాయకులు జంగిటి అంజయ్య కంతి రాజలింగం, బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్ రెడ్డి, గడపురం శశిరత్, గ్రామ అధ్యక్షుడు బైరగోని రవీందర్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చేర్యాల చేర్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వంగ భూపాల్ రెడ్డి, నాయకులు పుట్ట నర్సిహ్ములు, కాదనూరి అమర్నాథ్, జాజాల వెంకటరత్నం, కళ్యాణ మల్లేశం, గూటం మనోహర్, ఋషి కర్ణాకర్ రెడ్డి, బైరగోని మోహన్ గౌడ్, పాకనాటి శ్రీనివాస్ పులిగిల్ల రాజు, మంద వాసు రెడ్డి, శాడ ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవిఎం) గోదాంను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్ శివలింగయ్య గురువారం అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల సాధారణ తనిఖీల్లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంను తనిఖీ చేసినట్లు చెప్పారు. గోదాం ప్రాంతంలోని సిసి టివి కెమెరాల పనితీరును, ఫైర్, విద్యుత్ తదితర సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట అదనపు కలెక్టర్, జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎ.ఒ.రవీందర్, జనగామ తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా జెడ్పీటీసీ వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

లింగాలఘనపురం మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని, స్టేషన్ ఘనపూర్ భారాస ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గురువారం ప్రకటించారు. (నవంబర్ 02) సాధారణ శాసన సభ ఎన్నికలు-2023కు గాను స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ పార్టీ అభ్యర్థికడియం శ్రీహరి లింగాల ఘనపూర్ మండలం ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని నియమించారు. ఈ నియామకం పట్ల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



కాంగ్రెస్‌లోకి హమాలీ సంఘం నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన చెందిన హమాలీ సంఘం నాయకులు ప్యాట పక్కీరయ్య, పడిదే రాజశేఖర్ అధ్వర్యంలో గురువారం సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, లింగాల ఘనపురం మండల సర్పంచ్ సాదం విజయ్ మనోహర్, మాజీ ఎంపీటీసీ నీలం మోహన్ రాష్ట్ర ప్రధాకార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాస్వాగని అనిల్ గౌడ్, దామెర నాగరాజు, మండల యువజన అధ్యక్షుడు చిటకొరు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగినవారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి: టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-జనగామ



సరియైన కారణాలతో అర్హతలు కలిగిన వారికి ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కలిగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, ఆకుల శ్రీనివాస రావులు కోరారు. ఈ మేరకు గురువారం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు సిద్ధంగా ఉండాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ

శాసనసభ ఎన్నికలు- 2023, నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం, డిసిపి సీతారామ్‌తో కలిసి ఆయన జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనగామ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు ,ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్ ,ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారికి సూచనలు, సలహాలుఇచ్చారు.నామినేషన్ల పై నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అన్ని విషయాలను వివరించింది, లేనిది అడిగి తెలుసుకున్నారు.అంతేకాక నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులు, ప్రతిపాదకులు,ఇతరుల కోసంసౌకర్యాలు, తాగు నీరు, కుర్చీలు, టెంట్ ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలన్నారు,అభ్యర్థులు నామినేషన్ల సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివత్తి చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్ఓ గదితో పాటు, హెల్ప్ డెస్క్, సమావేశం గది, సహాయ ఎక్స్పెండించర్ అబ్జర్వర్ గదిని, రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఆయన వెంట జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణతో పాటు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఏవో వినోద్ కుమార్, తహసిల్దార్, మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

తిమ్మాపురంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిరా పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా సమక్షంలో భారీగా చేరారు. తిమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు వార్డ్ మెంబర్లు గొలుసుల సుధా రాజు, గోనె హరిత, హరికృష్ణ, పులి నవ్య ,రాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పులి శోభన్, మండల బిఆర్ ఎస్వి అధ్యక్షులు కోడిమాల సురేష్, రాధిక, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఎర్ర రాజు శోభ, భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఇందిర మాట్లాడుతూ్ట ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శి ఆగయ్య కాంగ్రెస్ లో చేరిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి మోత్కుపల్లి ఆగయ్య గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో మండలం గ్రామానికి చెందిన స్థానిక కార్యకర్తలు బిజెపి పార్టీ నుంచి జిల్లా కార్యదర్శి మోత్కుపల్లి ఆగయ్య, టిడిపి పార్టీ నుంచి ప్యాట ముత్తయ్య, టిఆర్ఎస్ పార్టీ నుంచి మంద సత్తి రెడ్డి, కేమిడి రాములు బోట్ల సుధాకర్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. మండల నాయకులు పాల్గొన్నారు.

మాదిగ రాజకీయ సమితి కడియంకు మద్దతు

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్ఘన్పూర్ నియోజవర్గ బిఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కడియం శ్రీహరికి మాదిగ రాజకీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు నియోజవర్గ ఇన్చార్జ్ నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికాయల చిరంజీవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటికాయల సంపత్, మాజీ ఎంపిటిసి తాటికాయల ఎల్లయ్య కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. కడియం శ్రీహరికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించడం జరుగుతుందన్నారు. కడియం శ్రీహరికి మా పూర్తి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, నరసింగం, ఏలియా, ఎల్లయ్య, సోమయ్య, యాదయ్య, యాకనాదం, సమ్మయ్య అశోక్ పాల్గొన్నారు.





ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా : కొమ్మూరి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని లింగలపల్లి గ్రామం నుంచి గురువారం వివిధ పార్టీల నుంచి 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే రైతులకు లాభం చేకూరుతుందని కాంగ్రెస్ అభ్యర్థిని బలపరుస్తామని అన్నారు. చేరిన వారిలో అన్నే బోయిన యాదగిరి, నరహరి, బొల్లు నరసింహులు, బొల్లు రమేష్ ,కర్రే ప్రవీణ్, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. జెంగిటి విద్యానాథ్, ఆరుగొండ పరశురాములు, కుందన మల్లేశం, కన్నెబోయిన చిన్న సత్తయ్య, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలి..

మండలంలోని ఆలింపూర్ గ్రామంలో గురువారం గడప గడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగాపలకరిస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 7వ గ్యారంటీ పథకం పెళ్లి చేసుకునే మహిళకు ఒక లక్ష రూపాయలు సహాయంతో పాటు తులం బంగారం పతకాలను ప్రతి ఓటర్‌కు వివరించారు. వీరి వెంట నాయకులు టౌన్ ప్రెసిడెంట్ కోడూరు మహాత్మ చారి, వేణు వందన, మల్యాల శీను, కొండ సిద్దయ్య, సందెల రాములు, దేవరకొండ రమేష్, లక్కార్స్ వెంకటేష్, బోసాని బాలరాజ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని తొర్రూరు సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్ తెలిపారు. గురువారం మండలంలోని శాతాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ పెద్దూరి శ్రావణితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రైతులు గోనెల ఉప్పలయ్య, గన్న శ్రీనివాస్, గన్న నరసింహ, ఐలేని ఆంజనేయులు, ఏనుగుతల వెంకటయ్య, బీరెల్లి కృష్ణ, బీరెల్లి నాగయ్య పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సంఘం వైస్ చైర్మన్‌గా మద్దికుంట రాధ

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రాథమిక వ్యవసాయ సంఘం వైస్ చైర్మన్గా లింగంపల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ మద్దికుంట రాధను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తా నన్నారు. వైస్ చైర్మన్ నాకు సహకరించిన డైరెక్టర్లకు, చైర్మన్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జనగామ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వల్ల రాజేశ్వర్ రెడ్డికి కృత జ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా ఆయనను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రాజేశ్వర్ రెడ్డిని కలిసిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, డైరెక్టర్లు కానుగంటి బాలచందర్, వేముల లక్ష్మణ్ గౌడ్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అన్నారం, లక్ష్మిబ్యారేజ్‌లు కుంగిపోవడానికి...

ప్రభుత్వ అవినీతే కారణం : ప్రభాకర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



దేశంలో కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కట్టి 60 సంవత్సరాలు గడిచినను చెక్కుచెదర లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కడుదుల ప్రభాకర్ పాలకుర్తిలో నవతెలంగాణతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గత నాలుగేళ్ల కింద నిర్మించిన అన్నారం, లక్ష్మీ బ్యారేజీలు కంగిపోవడానికి ప్రభుత్వ అవినీతి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని వారు విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి కొంతవరకు అమలు చేసిన, తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కొనసాగింపుగా అనేక చర్యలు చేపట్టి అభివృద్ధి పథంలోకి కొనసాగించిందని వారన్నారు. దేవాదుల పాత ప్రాజెక్టును కొనసాగించినట్లయితే తాము అనుకున్నన్నీ ముడుపులు కమిషన్లు రావన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆలోచనతో తెలంగాణ మొత్తం సస్య శ్యామలం చేసి కోటి ఎకరాలకు నీరు అందిస్తామన్న లక్ష్యంతో కాలేశ్వరం పేరుతో కొత్త ప్రాజెక్టును అమలు చేశాడని వారు ఎద్దేవా చేశారు. 30 వేల కోట్ల అంచనా ప్రారంభించిన కాలేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లను మించి ఖర్చు చేసినా కాలేశ్వరం ప్రాజెక్టును గత నాలుగేళ్ల క్రితం ముఖ్యమంత్రి జాతికి అంకితం చేశారని వారు గుర్తు చేశారు. నాలుగేళ్ల క్రితం ప్రారంభించిన లక్ష్మీ, అన్నారం బ్యారేజీలు ఇటీవల కాలంలో కంగిపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అవినీతి, కాంట్రాక్టర్ల నిరక్ష్యం వల్లే జరిగిందని వారు విమర్శించారు.

గిలిచేది..నిలిచేది బీఆర్ఎస్సే : హమాలీ సంఘం నేతలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



హమాలీ సంఘం నాయ కులకు బలవంతంగా కండువా కప్పిన కాంగ్రెస్ నేతలు వెంబడే తిరిగి బిఅర్ఎస్ కండువా కప్పుకున్న హమాలిలు గిలిచేది ..నిలిచేది బిఆర్ఎస్ పార్టీయే.. హమాలీ సంఘం నేతలు వెంకటేష్, కుమార్‌లు అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ పరువు తీసుకున్న పని అయిపోయిందని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.గురువారం హైకామాండ్ ఆదేశాలో లేక స్థానిక నేతల అతతనో గానీ... మం డల కేంద్రానికి చెందిన హామలిలు రోజు వారి పని నిమిత్తం ప్యాట పక్కిరయ్య, పడిదే రాజ శేఖర్ కొంత మంది బయలుదేరగా కొంత స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు మీటింగ్ ఉంది అని చెప్పి కాంగ్రెస్ నాయకుడి కళ్యాణ మండపం వద్దకు తీసుకెళ్లి బలవంతంగా కండువా కప్పి పార్టీలో చేరిపించుకున్నరు... అక్కడే అసలు కథ మొదటికి వచ్చింది ... బయటకు వచ్చిన హామాలిలు ... మళ్ళీ గంట వ్యవధిలోనే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని మమ్మల్ని మీటింగ్ అని అబద్ధపు మాటలు చెప్పి తీసుకు వెళ్ళారు వచ్చేది బిఆర్ఎస్సే... మా నాయకుడు కడియం శ్రీహరి కే మద్దతు అని తెలిపారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన నానపురం రేణుక కుటుంబానికి నల్ల సుధీర్ ఆధ్వర్యంలో జబర్దస్త్ ఆర్టిస్ట్ నూకరాజు ఆసియ సహకారంతో కూరగాయల బండి, వారి పిల్లలకు కావాల్సిన వస్త్రాలు 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల రాహుల్, బొట్ల రవి, నల్ల విజయ్, నల్ల విల్సన్, నల్ల సంపత్, కట్టగళ్ల కరుణాకర్, నల్ల కమలాకర్, బొట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బీజేపిని వీడిన రాష్ట్ర నాయకులు మాదాసు వెంకన్న

నియోజక వర్గంలో బీజేపికి షాక్...

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ఎన్నికల వేళ నియోజకవర్గంలో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. అట్టడుగులో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఈస్థాయిలో ఉందంటే తన వ్యయప్రయాసలే కారణమని, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో టికెట్ ఆశించినప్పటికీ దక్కకపోయేసరికి కలత చెంది, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 2018కి ముందుగా రాజకీయాల్లోకి వచ్చానని, రాజకీయం అంటే ఉద్యోగం కాదని సామాజిక బాధ్యతే ధ్యేయంగా నియోజకవర్గంలోని 3,500 కుటుంబాలకు పైగా చేయూతని అందించాలని అన్నారు. నాడు బలహీనపడి ఉన్న కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకై అహర్నిశలు పనిచేశానని, 2018లో ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్టు ఆశించి భంగపడిన తర్వాత ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఇతర పార్టీలకు దీటుగా నిలిచి ఎనిమిది వేల ఓట్లపైగా సాధించానని అన్నారు. పిదప బీజేపీలో చేరిన తర్వాత బండి సంజయ్ సూచనలు, అధినాయకుల మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలో అంతంతమాత్రంగానే ఉన్న బిజెపి పార్టీ, పార్టీ శ్రేణులను ప్రోత్సహిస్తూ ప్రత్యేకమైన శైలిలో పార్టీని ముందు వరుసలో ఉంచానని అన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో తనకున్న అభిమానులతో పాటుగా, 80వేల దళిత సామాజిక వర్గం ఉన్నారని అన్నారు. ఢిల్లీలో,రాష్ట్రంలో బిజెపికి ఏం జరిగిందో తెలియదు గానీ ఎలాంటి సమాచారం లేకుండా తనకొస్తుందన్న ఎమ్మెల్యే టిక్కెట్టు మాజీ మంత్రి గుండె విజయరామారావు కేటాయించడం పట్ల నిరాశలో పడిపోయానని అన్నారు. కిందిస్థాయిలో బూత్ కమిటీలతో సహా సర్వేలన్నీ నాకేనని చెప్పినా, ఇతర పార్టీ నాయకులు సైతం తనకు టిక్కెట్ రాకపోవడంపై విస్మయం చెంది బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడో ఉన్న పార్టీని సంస్థాగతంగా నిలిపి కష్టపడిన నన్ను బిజెపి పార్టీ విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లు పార్టీని మోసిన గుర్తింపు లేదని బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రను సైతం తానొక్కదినై ముందు వరుసలో నిలిచి ఎంతో వ్యయప్రయాసలకోర్చి కష్టపడి నాలుగేళ్లుగా కష్టపడిన ఫలితం లేకుండా పోయిందని, ఈ విదానంతో పార్టే బాధను కలిగించిందన్నారు. భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఇప్పటికీ పార్టీకి ఎంతో కషి చేశానని, ఇకపై ఆభారం మోసే పరిస్థితి లేదని, బంధువులు, అభిమానులు, పార్టీ శ్రేణులు, మండల అధ్యక్షులు సైతం తనతో చెబుతూ బాధపడ్డారని, కష్టసుఖాల్లో పార్టీ శ్రేణులకు ఎలాంటి సమయములోనైనా వెన్నుదన్నుగా నిలిచినప్పటికీ విస్మరించారని అన్నారు.రాష్ట్రంలో ఎదుగుతున్న పార్టీని నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఎందుకిలా జరుగుతోందొనని అన్నారు. తన భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో.. చీపురు పట్టిన విద్యార్థినిలు

తెల్లవారుజామున 5 గంటలకే పాఠశాలలో పరిశుభ్రత పనులు

సీసీ రోడ్లతో పాటు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత

వారం రోజులుగా పాఠశాలలో పరిశుభ్రత పనులు

నవతెలంగాణ-పాలకుర్తి



పుస్తకాలు పట్టాల్సిన చేతులే చీపుర్లు పడుతున్నాయి. తెల్లవారుజామున 5 గంటలకు వ్యాయామంతో పాటు ఆటలు ఆడాల్సిన విద్యార్థినిలు చీపురు పట్టి పాఠశాలలో పరిశుభ్రత పనులు చేస్తున్నారు. ఈ ఘటన మండల కేంద్రంలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో గత వారం రోజులుగా జరుగుతోంది. మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలే చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేసుకోవడం గత వారం రోజులుగా కొనసాగుతూనే ఉంది. యోగాతో పాటు వ్యాయామం చేసేందుకు విద్యార్థినిలు తెల్లవారుజామున 5 గంటలకే పాఠశాల ఆవరణలోని గ్రౌండ్‌లోకి వస్తారు. పాఠశాల గ్రౌండ్‌తో పాటు పాఠశాలలో ఉన్న సిసి రోడ్డుపై చెత్తను తొలగించేందుకు కార్మికులు ఉన్నప్పటికీ పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా పరిశుభ్రం చేసే కార్మికులతో పనులు చేయించకుండానే విద్యార్థినీలతో పనులు చేయిస్తున్నారు. ఆటలాడే సమయంలో విద్యార్థినీలు పనుల్లో నిమగ్నం అవుతున్నారు. విద్యార్థినీలతో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పనులు చేయించడం గమనర్హం. గురుకుల పాఠశాల ప్రధాన గేటు నుండి పాఠశాల వరకు విద్యార్థులు సిసి రోడ్లను శుభ్రం చేసుకుంటున్నారు. పరిశుభ్రత కోసమే పనులు చేసుకుంటున్నామని విద్యార్థినీలు తెలిపారు. ఈ విషయంపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మిని వివరణ కోరగా పాఠశాలలో సిసి రోడ్లతో పాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రత కోసం పరిశుభ్రత చేసే కార్మికులు ఉన్నారని, వారు సమయానికి రాకపోవడంతో విద్యార్థినీలే శుభ్రం చేసుకుంటున్నారని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో జంపింగుల జాతర

రోజు రోజుకు తగ్గుతున్న గులాబి నాయకులు

అసంతప్తి నేతలతో కాంగ్రెస్ ఊపు

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయి, మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు సమ వేస్తున్న వేళ ప్రధాన పార్టీలకు చెందిన నేతలు హస్తం వైపు చూస్తున్నారు, ఈ క్రమంలో టిఆర్ఎస్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు చిన్న ముప్పారం గ్రామ ఎంపీటీసీ కదిరే జగన్ మరియు చిన్న నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు దాసరి ప్రకాష్ ఈ ఇద్దరు కీలక నేతలు మండలానికి చెందినవారు. గత కొన్ని రోజులుగా టిఆర్ఎస్ పార్టీలో కీలకంగా పని చేసిన నేతలు జిల్లాలో, మండలంలో చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను రోజు రోజుకు పెరుగుతుండడంతో ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీలో సరైన అభ్యర్థి లేక చూస్తూ ఉండిపోయారు. ప్రజా నాయకుడు డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో జరుగుతున్న అన్యాయ అక్రమాలను నిలదీసే నాయకుడు వచ్చాడని గురువారం మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కదిరే జగన్‌తో పాటు చిన్న ముప్పారం గ్రామంలో మూడవ వార్డు సభ్యుడు గూడ సతీష్



,నాలుగో వార్డ్ సభ్యుడు కార్పోతుల సతీష్, ఏడవ వార్డు సభ్యుడు దర్శనం నారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లబోయిన శ్రీనివాస్, నర నరేష్ ,నర్రా విజయ్, ఎల్లబోయిన సంతోష్, ఇనుగుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల నరేష్, చిన్ననాగారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కామినేని సురేష్ ఆధ్వర్యంలో నాల్గవ వార్డు సభ్యుడు బత్తిని యాదగిరి ,రెండవ వార్డ్ సభ్యుడు చెడుపాక సుజాత యాకన్న, మండల నాయకుడు బైరు వెంకటేశ్వర్లు, గుండ్ల యాకయ్య, చెడుపాక వెంకన్న ,అశోక్, మురగుండ్ల వెంకన్న, చెడుపాక యాకయ్య, చంద్రమౌళి మహేష్, సోమయ్య మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పార్టీలో చేరారు.

ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన ఆకుల నాగరాజు కూతురు ఇటీవల ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మరణించగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలు కుటుంబానికి గురువారం అంజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షుడు సంపత్, నాయకులు యాదగిరి, రాజారాం, రామరాజు, జయపాల్ రెడ్డి, రవీంద్ర చారి, వెంకటేష్, కృష్ణ,అనిల్,విజయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల జిల్లాల నర్సయ్య ఇటీవలే మృతి చెందారు. గురువారం వారి కుటుంబానికి మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేష్ గౌడ్, ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ 150క్వింటాల్ల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, విఠల్, మధు,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎల్.హెచ్.పి.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంగీలాల్



నవతెలంగాణ-బయ్యారం

లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం నుండి ఇల్లందు నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా వాంకుడోత్ మంగీలాల్ నాయక్ బరిలో నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గార్ల మండలం చిన్న కృష్ణాపురం గ్రామానికి చెందిన ఆయన ప్రస్తుతం ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. బిఏ పూర్తి చేసి, లంబాడి గిరిజన సమస్యల పై గత పది సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పై పూర్తి అవగాహనతో, నిరుపేద బడుగు బలహీన గిరిజన ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నామినేషన్‌ల స్వీకరణకు సర్వం సిద్ధం

- రిటర్నింగ్ అధికారి, తొర్రూరు ఆర్డీవో నరసింహారావు వెల్లడి

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం 101 (ఎస్టీ) నేటి నుండి నామినేషన్ స్వీకరణకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి, తొర్రూరు ఆర్డీవో నరసింహారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నామినేషన్ వేయటానికి అభ్యర్థితో పాటు మరో ముగ్గురికి అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. నామినేషన్ వేయటానికి వస్తున్నా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. నామినేషన్ వేసే కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాట్లను, ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.



ఏజెన్సీలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ, జడ్పీ చైర్మన్ బిందు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ నాయక్, జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ కలిసి గురువారం మండలంలోని ఇసుకమేది, మిర్యాలపేట, నారాయణపురం, లక్ష్మీపురం, కంబాలపల్లి, కొయ్యగూడెం గ్రామపంచాయతీలలోని గ్రామాలలో ఇంటి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యేగా హరిప్రియ నాయక్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. లక్ష్మీపురం గ్రామంలోపొడుగు సుగుణ, ఉప సర్పంచ్ సనప నరేష్,వార్డ్ మెంబెర్స్ సనప యశోద, యూత్ లీడర్ సనప ప్రసాద్, వెంకటేష్, సుధాకర్, వజ్జ నరేష్ బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే హరిప్రియ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ డైరెక్టర్ లు, వార్డు సభ్యులు, గ్రామ, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఛలో హైదరాబాద్ కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కోమటిపల్లిలో ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్ కరపత్రాన్ని పోలేపాక శంకర్ నవంబర్ 11వ తేదీన విజయవంతం చేయాలని జల్ల శ్రీను, పూలపాక బిక్షపతి అధ్యక్షతన గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభను ఇనుగుర్తి మండలాలు కేసముద్రం మండలం జిల్లాలోని అన్ని గ్రామాల మాదిగలు, ఉప కులాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభనువిజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపాక వెంకన్న, మట్టి వెంకన్న, కొమ్ము కాంతయ్య, ఇసం పెల్లి అశ్విన్, మాంకాల వినయ్, బీరు అనిల్, కొమ్ము రాజు, పోలేపాక లక్ష్మి, పోలేపాక విశ్వతేజ, బొల్లంపల్లి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఐలయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి



మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉమ్మగోని ఐలయ్యను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి నియామక పత్రం అందజేశారు. రానున్న ఎన్నికల్లో విజయం దిశగా కార్యకర్తలను సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. తనపై నమ్మకంతో తనకు ఈ పదవి అందించిన జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్‌లకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు రావుల మల్లేశం,చిర్రగోని సారయ్య, కొమ్మనబోయిన బిక్షం ,ఎస్కె జానీ,శేరు శ్రీనివాస్, ఉమ్మగోని ప్రభాకర్, సింగిల్ విండో డైరెక్టర్ నూనావత్ శ్రీనివాస్, నూనావత్ భద్రు పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరు పోరాడాలి : దార్ల శివరాజ్

నవతెలంగాణ-నెల్లికుదురు



బహుజన రాజ్య స్థాపన కై ప్రతి ఒక్కరం పోరాడే సమయం ఆసన్నమైందని బిఎస్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. మండలంలోని జామ తండ తార సింగ్ భావి గ్రామంలో గురువారం మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి గుగులోతు శేఖర్‌తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరికి విద్య వైద్యంతో పాటు అన్ని రంగాల మౌలిక వసతులు లభించాలంటే అది కేవలం బిఎస్పి పార్టీ గెలిస్తేనే సాధ్యం అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్న తప్ప తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోవడంలో విఫలం చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి దార ప్రసాద్ రావు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్,జిల్లా నాయకులు పాల్వాయి బుచ్చిరాములు,జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, జిల్లా ఈసీ మెంబర్ తప్పట్ల చాణక్య, మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు నాగరాజు తోకల, గూడూరు మండల అధ్యక్షులు గులగట్టు హేమంత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నాగరాజుకు ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కట్టుగూడెం గ్రామానికి చెందిన అలేం నాగరాజు(43) గురువారం మరణించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి సొసైటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, భూక్య రవి నాయక్, రేఖ ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల వేడుకలు

నవతెలంగాణ-నరసింహులపేట

సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పిలుపులో భాగంగా భూమికోసం భుక్తి కోసం జరుగుతున్న పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ నవంబర్1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభను మండలంలోని పడమటి గూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జక్కుల ఐలన్న జండా ఆవిష్కరించారు. భూమికోసం భుక్తి కోసం భారతదేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో మృత్యువును ముద్దాడిన వీర కిశోరాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న, దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న, డివిజన్ నాయకులు చిమ్ముల కమలాకర్, యశోద యాకూబ్, బిక్షపతి, గ్రామ కార్యదర్శి బూడిగ నాగరాజు, పాల్గొన్న సభ్యులు జక్కుల యక్కసాయిలు, చిర్రా సాయి, బొబ్బిలి నాగరాజు, జక్కుల సతీష్ కొండ, లింగయ్య, హెచ్ శ్రీను, హెచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను బొంద పేటడమే ప్రధాన లక్ష్యం

- బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్

నవతెలంగాణ-గూడూరు



ఎన్నికల్లో కేసీఆర్‌ను బొంద పెట్టడమే ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం సాయంకాలం గూడూరు మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాదం బహిరంగ సభ బిజెపి మండలాధ్యక్షుడు వాంకుడోత్ మోతిలాల్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు వేల సంఖ్యలో జనం హాజరయ్యారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ సెంటిమెంట్‌తో తెలంగాణ ప్రజలను దగా చేశారని ఈసారి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి తెలంగాణ ప్రజల సత్తా ఏంటో చాటుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరిచి లక్షల కోట్ల అవినీతి చేశారని ఆరోపించారు. నేటి తెలంగాణ పల్లెల్లో జరిగిన అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరిగిందని గుర్తు చేశారు. అవినీతి రహిత పాలన అందించడమే బిజెపి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని ప్రజలకు వివరించారు. తెలంగాణ ప్రజల టాక్సీలతో వచ్చిన సొమ్మును కోట్లాది రూపాయలు దండుకున్నారని కుటుంబ పాలన అంతం అందించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. నేడు పల్లెల్లో కేసీఆర్ పుణ్యమా అని గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటుచేసి పచ్చని సంసారాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్రూమ్స్, దళిత బంధు, దళితులకు మూడెకరాల భూమి, పలు సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కెసిఆర్‌ను ఇంటికి పంపవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కెసిఆర్ పరిపాలనలో ఎమ్మెల్యేలు కూడా అలాగే ఉన్నారని, అవినీతి పాలన అంతం అందించేందుకు సమయం ఆసన్నమైందని స్థానిక ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై కూడా విమర్శలు చేశారు. చెట్టు ఓటు పెడితే విత్తనం ఓటే అవుతుందా అని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గూడూరు ప్రాంత బిడ్డ జాటోత్ హుస్సేన్ నాయకుడు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు.

మీ ప్రాంత బిడ్డను ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్

మీ ప్రాంత బిడ్డను ఈసారి ఓటు వేసి ఆశీర్వదించండి అని అభివృద్ధి చేస్తానన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇతర ప్రాంతాలలో ఎమ్మెల్యేలు అవుతున్నారని వారికి ఓట్లు తప్ప ప్రాంతా అభివృద్ధి మాత్రం మరిచారని అన్నారు. ఇంటింటా గడపగడప వెళ్లి నియోజకవర్గంలో మొత్తం ప్రజా సమస్యలను గుర్తించానని గెలిపించినట్లయితే అన్ని విడుతల వారీగా సమస్యలను పరిష్కరించి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో మచ్చర్ల సర్పంచ్ మని చందన, వివిధ ప్రాంతాల గ్రామాలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సభలో జిల్లా పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు, నాయకులు నాయిని ధర్మారెడ్డి, మేరెడి సురేందర్, సమ్మెట సుధాకర్, లక్ష్మణ్, నాగరాజు,సుధీర్ రెడ్డి, ధర్మేష్ రెడ్డి, మలేష్, శ్రీశైలం క్షేత్రస్థాయి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఉద్యోగ, కార్మికుల డిమాండ్‌లను మేనిఫెస్టోలో చేర్చాలి

- కార్మిక సామాజిక భద్రత చట్టాలను పటిష్టం చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-పెద్దవంగర



రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఉద్యోగం, కార్మికుల న్యాయపరమైన డిమాండ్ లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో యూనియన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉద్యోగ, కార్మికుల డిమాండ్లకు పరిష్కారాలు మేనిఫెస్టోలో చేర్చకపోవడం సమంజసం కాదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్, బీజేపీని ఓడించేందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక్క పరిశ్రమ కూడా లేని జిల్లా మహబూబాబాద్ అని, జిల్లాలో ఉక్కు, బైరటీస్, సున్నం పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. హమాలి, ట్రాన్స్పోర్ట్, స్ట్రీట్ వెండర్స్, మిర్చి తొడిమెలు తీసేటువంటి అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశ, ఐకెపి వీవోఏ, మధ్యాహ్న భోజన కార్మికులకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలన్నారు. తక్షణమే కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. కార్మికుల హక్కులకు భరోసా కల్పించే, సామాజిక భద్రత చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, సీనియర్ నాయకులు బొల్లం అశోక్, ఎండీ యాకూబ్, జిల్లా నాయకులు జమ్ముల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రాపోలు వీరన్న, సీఐటీయూ మండల అధ్యక్షుడు కసరబోయిన కుమారస్వామి, తిమ్మిడి రవి, గుంటుక కుమార్, పిట్టల రాములు, అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప, నాయకులు ఝాన్సీ, మంజుల, రేణుక, సరళ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకై బీఆర్ఎస్ బీజేపీలను ఓడించాలి

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ఉద్యోగ, కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వ విధానాలతో పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్, బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ పిలుపు నిచ్చారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి రాజ్యాంగ సంస్థలను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలపై దాడులకు వాడుకుంటుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ బరితెగించిన విచ్ఛిన్నకర విద్వేష పాసిస్టు విధానాలను సంపూర్ణంగా కెసిఆర్ ఆమోదిస్తూ వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో కెసిఆర్ తమ గారడి మాటలతో పాలన సాగిస్తూ ప్రజలను మభ్యపెడుతూ గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా నియంతృత్వ విధానాలతో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాల కల్పనలో మొండి చేయి చూపిస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త నిబద్ధతతో కృషి చేయాలని, బిజెపి,బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలను బహిర్గతపరిచి ఎన్నికల్లో ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, మల్లెపాక యాకన్న, అంజి, నాయిని వెంకన్న, కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలపై ఆకస్మిక తనిఖీ చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో మద్యం అమ్మకాలపై దృష్టి పెట్టాలని ఆకస్మిక తనిఖీలు చేపట్టి కేసులు బుక్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మద్యం విక్రయాలు నగదు పంపిణీలు ఇసుక తరలింపు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్‌తో కలిసి సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా గూడూరు మండలం పై సమీక్షిస్తూ 51 పోలింగ్ స్టేషన్లో పరిధిలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గూడూరు మండలంలో 39 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 84 హెబిటేషన్లు ఉన్నాయని 150 బెల్ట్ షాపులు నిర్వహణ జరుగుతున్నదని వివరించగా తక్షణం బెల్ట్ షాపులు మూసి వేయించాలన్నారు. ఇసుక తరలింపు పై మాట్లాడుతూ జాతీయ రహదారులపై ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తే సంబంధిత అధికారులపైచర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని గోడౌన్స్ సినిమా హాల్స్ తనిఖీ చేయాలని బ్యాంకుల ఖాతాలు లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు. ఎస్ఎస్‌టి టీమ్స్ విస్తృతంగా వినియోగించుకోవాలని ఓటర్ల జాబితాలో పోలింగ్ స్టేషన్లపై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల భద్రతకై మన ఊరు మన బడి పాఠశాలల పరిధిలో ఉన్న వాటికి కాంపౌండ్ నిర్మాణం చేపట్టాలని లేని పాఠశాలలకు బార్కేటింగ్ చేయించాలన్నారు.పోడు పట్టాల సమస్య లేదని అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తేగా పోలింగ్ మార్జిన్స్ కొద్దిగా తేడాలు ఉన్నచోట అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం బైండ్ ఓవర్ కేసులు వనరల్ బుల్ మ్యాపింగ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారిని నర్మద తాసిల్దార్‌లు, ఎంపీడీవోలు పోలీస్ అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది అత్యవసర సేవ విభాగంలో విధులలో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతిపాదనలు సకాలంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శశాంక అన్నారు. ఈ సందర్భంగా కె.శశాంక మాట్లాడుతూ ప్రత్యక్షంగా ఓటు వేయడానికి వీలులేని వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని అన్నారు. ఎన్నికల విధులలో ఉండే అధికారులు సిబ్బందికి, భారత ఎన్నికల కమిషన్ గుర్తించిన 13 రకాల అత్యవసర సేవలు రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియో గించుకునేవారు పోలింగ్‌కు పది రోజుల ముందు ఫామ్ 12 ద్వారా రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నారు. విధులలో ఉన్న సిబ్బందికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని అధికారులు సంబంధిత పోస్టల్ బ్యాలెట్ ప్రతిపాదనలు సకాలంలో సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు సుధాకర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి సుబ్బారావు, వరలక్ష్మి, నియోజకవర్గ అధికారులు నాగభవాని, అశోక్ పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల ఐకెపి అధ్వర్యంలో వసుంధర సంఘం నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తహసిల్దార్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం, రవీందర్ సిసి రమేష్ వసుంధర గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వీవోఏ సుజాత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కు రాజీనామా... బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-గూడూరు



కాంగ్రెస్ పార్టీకి రాజీనామా టిఆర్ఎస్‌లో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం గూడూరు మండలంలోని దామరవంచ ఎంపీటీసీ నునవత్ స్వాతి రవి నాయక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నునవత్ ఈర్యా, గ్రామ మహిళ అధ్యక్షురాలు బుక్య పద్మ, గ్రామ వార్డు సభ్యులు, తదితరులు టిఆర్ఎస్‌లో చేరారు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని ఎంపీటీసీ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ మాట్లాడుతు నా గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుడిగా భావించి, భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ ఎండి ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు, వెంకట్ కష్ణ రెడ్డి, నుకల సురేందర్, ముక్క లక్ష్మణ్ రావు, వైస్ ఎంపీపీ అరే వీరన్న, సంపత్ రావు, కోడి రవి, ఉప సర్పంచ్ సత్తి రెడ్డి, గాదె నరసింహ రెడ్డి, రాఘవ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యకర్తకు పరామర్శ

నవతెలంగాణ-గార్ల



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు అధికారులు కృషి చేయాలని సిపిఎం, ఐద్వా మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతిలు కోరారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతి పరురాలు తోకల జ్యోతిని అదే గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తల దాడిలో గాయపడి స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న జ్యోతిని గురువారం పరామర్శించారు. అధికార పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు ఇల్లందు మీటింగ్‌కు రాలేదని కర్రలతో దాడి చేసి తన భర్త వెంకన్నను, తనను గాయపరిచారని బాధితురాలు జ్యోతి సిపిఎం, మహిళ సంఘం నాయకుల ముందు వాపోయారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు భాధితురాలు జ్యోతి తెలిపారు. పరామర్శించిన వారిలో కెవిపిఎస్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సిహెచ్. ఎల్లయ్య వి.కొండయ్య తదితరులు ఉన్నారు.

ప్రజా ఉద్యమాల అవసరాలకే పార్టీ కార్యాలయం

నవతెలంగాణ-గార్ల



ప్రజా ఉద్యమాల కార్యకలాపాల అవసరాలకే న్యూడెమోక్రసి పార్టీ కార్యాలయం ప్రారంభం చేసినట్లు అ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయాన్ని గురువారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి మండలంలో న్యూడెమోక్రసి పార్టీ ప్రజా ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తుందని, ఇప్పటికీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉందని చెప్పారు.ఈ క్రమంలోనే ప్రజా ఉద్యమాల అవసరాల రీత్యా విప్లవ పార్టీ కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డి మండల కార్యదర్శి జి.సక్రు, నాయకులు వీరభద్రం, మనోహర్, మంగీలాల్, మానియా, సక్రు, సర్వయ్య, వి.లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, జి.మాధవరావు భద్రాజి, శ్రీను, చిన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-గార్ల



నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల బూత్ లెవల్ అధ్యక్షులను పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఎంపిక చేసినట్లు మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 మంది నియామక పత్రాలను జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. సీతంపేటకు జి.వీర్యా, బి.దేవ్ సింగ్, సత్యనారాయణపురం టి.స్వాతి, ముల్కనూరు ఎ.రాజీవ్ కుమార్, అంజనాపురం టి.రూపాబాయి,పెద్ద కిష్టాపురం ఎన్.వీరభద్రం,చిన్న కిష్టాపురం యం.లాల్ సింగ్, యం.రామారావు, మద్దివంచ పి.ఉపేందర్,రాంపురం వై.సాయి,గార్ల టి.కృష్ణ, కె.కుమార్, యం.వినోద, మర్రిగూడెం జె.పధ్వీ రాజ్,బి.బిక్కు,గార్ల జె.శ్రీనివాసరావు, పి.నర్సయ్య, జి.శ్రీను,శేరిపురం ఎ.మాణిక్యరావు,నగరం బి.వీరన్న,కొత్త పోచారం బి.ప్రసాద్, బి.సురేష్, కోట్యానాయక్ తండ జి.వశ్యా,గోపాలపురం బి.నవీన్, వై.శ్రీనివాస్, బుద్దారం వై.వీరాస్వామి,వెంకటాపురం తండా బి.రావూజీ, బిఆర్ఎన్ తండా బి.రావూజీ నాయక్,పుల్లూరు యం.నవీన్, సిహెచ్ శ్రీను,చిన్న బంజార తండ టి.శారదలను నియమించినట్లు తెలిపారు.

పార్టీలు మారే నాయకులను నమ్మవద్దు

బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు నల్లని నవీన్ రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



నాయకుల స్వార్థం కోసం పార్టీలు మారే రాజకీయ నాయకులను ప్రజలు నమ్మవద్దని బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు నల్లని నవీన్ రావు, మునిగిల వీడు గ్రామ పార్టీ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిగిలవిడు గ్రామానికి చెందిన పట్నం శెట్టి నాగరాజు అనే వ్యక్తి ఈరోజు కూడా పార్టీ అభివృద్ధికి సహకరించలేదని అన్నారు. ప్రజలు ఆయన చెప్పే మాటలను ఎవరు నమ్మరని తెలిపారు. ఏ ఎన్నికల వచ్చినా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయని వ్యక్తి నేడు వందల మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినామని చెప్పుకోవడం సరైనది కాదని అన్నారు. అతని మాటలకు ఎవరు కూడా మోసపోరని నమ్మే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేసిన అభివృద్ధి పనులు ఎన్నో ఉన్నాయని, తిరిగి మళ్ళీ అనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ ఈసంపల్లి మంగయ్య, నాయకులు ఈసంపల్లి సత్యనారాయణ, కొమ్మన పైన ముఖేష్, వెంకన్న, బాలరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలో కామారం గ్రామానికి చెందిన పెనుక శంకర్ రావు బీఆర్ఎస్ వార్డు మెంబర్ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా విషయం తెలుగుకున్న తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి మృతుడి కుటుంబానికి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామారం సర్పంచ్ ఈసం కాంతారావు, ఉప సర్పంచ్ మాణిక్యరావు, ఈసం రామారావు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి : ఎస్ఐ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలని ఏనుమాముల ఎస్ఐ పోగుల శ్రీకాంత్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం వివిధ పార్టీలకు చెందిన నాయకులను అరెస్టు చేసి వరంగల్ ఎమ్మార్వో ముందు బైండోవర్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి గొడవలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరి ప్రచారం వారు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పోలీసులు బైండోవర్ చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అడుప మహేష్, ఎండి జావిద్ నాయకులు వడ్లకొండ తిరుపతి, సిరిగిరి జంపయ్య, సంతోష్ ఏకామ్రాచారి, కంభం శివ, తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించాలి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

నిర్మాణ దారులు ప్రభుత్వం సూచించిన నిబంధ నలు పాటించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు.గురువారం బల్దియా పరిధి లోని గుండ్ల సింగారం,ప్రశాంత్ నగర్,సిద్దార్థ నగర్ ప్రాంతాల్లో కమీషనర్ క్షేత్ర స్థాయి లో పర్య టించి టి.ఎస్-బిపాస్ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసిన బహుళ అంతస్తుల నిర్మాణాల ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ టి.ఎస్-.బిపాస్ లో పేర్కొన్న నిర్దేశిత విధానాలను పరిగణ లోకి తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని,ప్రదానం గా సెట్ బ్యాక్ లపై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, పట్టణ ప్రణాళిక అధికారులు సుష్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో నామినేషన్ల స్వీకరణకు సర్వంసిద్ధం

- నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-వరంగల్

సాధారణ అసెంబ్లీ ఎన్నికలు -2023లో భాగంగా వరంగల్ (తూర్పు)106-నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు సర్వం సిద్ధం చేసినట్లు రిటర్నింగ్ అధికారి షేక్‌రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీతో కలిసి బారికేడ్ల ఏర్పాటు, పోలీసు బందోబస్తు, మీడియా పాయింట్ ఏర్పాటు తదితర అంశాలపై బల్దియా ఆవరణలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ఓ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ఈనెల 3న (నేటి నుండి) 10వ తేది వరకు కొనసాగుతుందని, నిర్దేశిత తేదీల్లో నామినేషన్ ప్రక్రియ ఉదయం 11 నుండి సాయంత్రం 3 గంటల లోపు జరుగుతుందని ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, నిర్దేశిత సమయం ముగిసిన అనంతరం ఎలాంటి నామినేషన్ గానీ, అభ్యర్థిని అనుమతించ బడదని, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక అభ్యర్థి రెండు చోట్ల పోటీ చేసే అవకాశం ఉంటుందని, మొత్తంగా 4 సెట్‌లకు మించి దరఖాస్తులు అనుమతించ బడవని, అభ్యర్థి తో పాటు నలుగురికి మాత్రమే నామినేషన్ దాఖలుకు అనుమతి ఉంటుందని, అభ్యర్థులకు నామినేషన్ సమర్పణ సులువుగా జరగడానికి వీలుగా 5 కౌంటర్ లతో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ అవకాశాన్ని నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు వినియోగించుకోవాలని, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఎన్నికల్లో ఖర్చు చేయగా నికి వీలు లేదని, ఇందుకోసం డిక్లరేషన్ సమర్పించాలని అన్నారు.సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల మేర ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,నామినేషన్ సమర్పించు అభ్యర్థులు 30 నిమిషాలు ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని, చివరినిమిషం వరకు వేచిచూసే ధోరణి సరికాదని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్క రూ సహకరించాలని డీసీపీ తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది అవగాహన కోసం ఆర్వో ఛాంబర్‌లో మాక్ నామినేషన్ ప్రక్రియ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ బోనాల కిషన్, తహశీల్దార్ ఇక్బాల్, సీఐ వెంకటేశ్వర్లు, ఎన్నికల డీటీ మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్స్ పంపిణీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం రెవెన్యూ ఉద్యోగి (ఆర్ఐ) కాలువల శ్రీనివాస్ స్టడీ చైర్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి, సామాజిక సేవకుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు నిశాంత్ వేణు, జాకీర్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు హమాలీ సంఘం మద్దతు

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన హమాలీ సంఘం బీఆర్ఎస్ పార్టీకి వారి పూర్తి మద్దతు తెలుపుతూ గురువారం మండలంలోని పార్టీ కార్యాలయంలో ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావుని కలిసి పార్టీ కండువాలు కప్పుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు భారీ మెజారిటీ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ హమాలీ సంఘం నాయకులు, సభ్యులు గత కొన్ని సంవత్సరాలుగా ఎర్రబెల్లి వెంటే ఉండడం అభినందనీయమన్నారు. హమాలీ సంఘం కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. తదుపరి వల్లపు బిక్షం, దొంతరబోయిన యాకయ్య, నేతవత్ రామోజీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండలఅధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గ్రామ పార్టీ ఇంచార్జి వేముల రమేష్, గ్రామఅధ్యక్షుడు చేగురి మల్లేష్, మండల నాయకులు నాగపూరి అశోక్, సర్పంచ్ సూదుల దేవేందర్, ఎంపీటీసీ మునవత్ వెంకన్న, ఉప సర్పంచ్ ఏనుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక అవాస్తవం

నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ లో చేరిక అవాస్తవమని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మరాయని పహాడ్ ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్పించి సంకలు గుద్దుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు పిచ్చి పరాకాష్టకు చేరిందని తీవ్రంగా విమర్శించారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఎంపీటీసీ

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని శాయంపేట ఎంపీటీసీ కాగిత బిక్షపతి మండల నాయకుడు రడం భరత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చల్లా తన నివాసంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజకుమార్, శ్రీకాంత్, కోట ప్రమోద్, లెనిన్, కొమ్మల సర్పంచ్ నాగేశ్వరరావు, రాంపూర్ సర్పంచ్ గోపి, బీఆర్ఎస్ మండల నాయకులు పేర్ల శ్రావణ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపుల్లో ఆదర్శంగా మరియపురం

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని ఆదర్శ గ్రామం మరియాపురంలో నాలుగేళ్లుగా 100 శాతం పన్నులు వసూలు చేస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా ఈ సంవత్సరం ముందుగానే అక్టోబర్ నెలలోనే పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పన్నుల వసూలులలో సహకారం ఇచ్చిన గ్రామప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, సహకారం ఇలానే ఉంటే గ్రామాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తానన్నారు.

ఓటును వినియోగించుకోవాలి



తెలంగాణ-గీసుగొండ

మండలంలోని స మస్యాత్మక గ్రామాలైన ఎలుకుర్తి, కొమ్మాల, వంచనగిరి, గొర్రెకుంటలో గీసుకొండ పోలీసుల ఆ ధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలుఎలాంటి భయాందోళన గురి కా కుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎస్సై వెంకన్న, ఎస్సై శ్వేత, బీఎస్ఎఫ్ ఎస్సై మదన్, రామ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది కోరారు.

మరోసారి పెద్ది గెలుపే లక్ష్యం

నవతెలంగాణ-నెక్కొండ

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పాటుపడాలని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు కల్లపల్లి సురేష్ అన్నారు. మండలంలోని తోపనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి గెలుపుకై ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఈదునూరి రమేష్ ఆధ్వర్యంలో దళిత కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు కల్లేపెల్లి సురేష్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా కార్యదర్శి ఈదునూరి వెంకటేశ్వర్లు, నేలమారి నాగరాజు, సర్పంచ్ మహ్మద్ పకీర్, ఉప సర్పంచ్ బండారు సమ్మయ్య, కన్నెబోయిన వెంకన్న, సొసైటీ డైరెక్టర్ మట్టే బాబు, అంబాటి వీరారెడ్డి, బండారు మురళి, మునిగే అశోక్, మట్టే వెంకన్న, గడ్డం రమేష్,తోళ్ళ యకయ్యా, మెరుగు ఏలియా, మునిగే ప్రకాశం, కొత్తపల్లి ప్రకాశం, దేవులపల్లి వెంకటయ్య, మెరుగు సంపత్, కొత్తపల్లి రాజశేఖర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏం పనులు చేశారని ఓట్లు అడుగుతారు : ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గానికి ఏం చేశారని ఎన్నికల్లో ఓట్లడుగుతారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిని ప్రశ్నించారు.గురువారం మండలంలోని గురిజాల గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ సన్నాహ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ వెనుకబాటుకు 60 యేండ్ల పాలనే కారణమన్నారు. కాంగ్రెస్ పాలనలో సాగించిన ప్రాంతీయ వివక్ష కారణంగానే నాడు తెలంగాణ ఉద్యమం పుట్టిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సమాజం మొత్తం ఏకమై పోరాడి తెచ్చికున్న తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్న చేసేందుకు ఢిల్లీ నుంచి పావులు కదుపుతున్నారన్నారని విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం పథకంపై బీఆర్ఎస్‌కు మాత్రమే పేటేంట్ హక్కు ఉంటుందన్నారు. సాగునీటిపై అవగాహన లేదని, సంక్షేమ పట్ల ఏడాడు ఆలోచించని పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారం అప్పగిస్తే నిత్యం కుర్చిల కొట్లాటలు, రాజకీయ ఘర్షణ వాతవరణమే ఉంటుందన్నారు. ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోవడమే కాంగ్రెస్ నాయకత్వానికి తెల్సిందన్నారు. తెలంగాణకు ముందకు తెలంగాణ వచ్చాక ఏం సాధించుకున్నామో, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏంటో బేరేజీ చేసుకొని ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నాయకుల కల్లుబుల్లి మాటలు వింటే తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలౌతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ సంక్షేమం పట్ల కేసీఆర్‌కు తెల్సినంతా మరొకరికి తెలియదని తెలిపారు. సకల ప్రజల బాధలు తెల్సిన ఏకైక నాయకుడు కేసీఆర్‌ను మరోసారి గెలిపించి తెలంగాణ గడ్డపై మరో సారి గులాబీ ఎగరవేయాలన్నారు.

ఇక నియోజకవర్గంలో కాంగ్రెస్‌అభ్యర్థిగా పోటి చేసే నాయకుడు 30 ఏళ్ల వివిధ పదవుల్లో కొనసాగాడని ఆయన పదవిహాయంలో నర్సంపేటకు ఏం చేశాడో చెప్పి ఓట్ల అడుగాలన్నారు. తనకు ఒక్క సారి అవకాశం ఇస్తేనే కోట్లాది నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టానని ప్రభుత్వం అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతిఇంటా చేర్చానన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ కరోనా వంటి కష్టకాలంలోనూ వీడకుండా ఆపదలో సేవలందించాన్నారు.నాలుగేండ్లగా ప్రజలకు మొఖం కూడా చూడని నాయకులు ఓట్లు ఏం మొఖం పెట్టుకొని అడుగుతాడో ప్రశ్నించాలని సూచించారు. ఓట్లేసుకొని సొంత పనులు చక్కదిద్దుకున్నారే గానీ ఏనాడు ప్రజల బాగోగుల గురించి ఆలోచింది లేదని దుయ్యపట్టారు. అందుబాట్లో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకొనే నన్ను తిరిగి గెలిపించినట్లయితే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేసి నర్సంపేట ఖ్యాతిని పెంచుతానన్నారు. కీలమైన ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు కార్మోనుకులై పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, నాయకులు మచ్చిక నర్సయ్య, దూడల సాంబయ్య, మోతె జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికల పరంపర..

బీఆర్ఎస్‌లో పలు పార్టీకు చెందిన వారు చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్ష్యంలో నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన బిజేపీ, కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నాయకులు పలువురు చేశారు. నెక్కొండ మండలం అజ్మీరా మేంగ్యా నాయక్ తండా, గొట్లకొండ గ్రామానికి చెందిన గిరిజనులు చేశారు. చెన్నారావుపేట మండలం కాంగ్రెస్‌కు చెందిన 35 కుటుంబాలు చేరినట్లు ప్రకటించారు.నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు చేరగా దుగ్గొండి మండలం రేబల్లికు చెందిన బీజేపీ యువమోర్చ మండలాధ్యక్షులు తిక్క సుభాష్ బీఆర్ఎస్ చేరారు. జీడికల్‌కు చెందిన 30మంది యువకులు బీఆర్ఎస్ చేరగా వీరందరికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

కబ్జాలు లేని నగరానికై కాంగ్రెస్‌ను గెలిపించాలి : నాయిని

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మన పిల్లల భవిష్యత్తు కోసం, కబ్జాలు లేని నగరం కోసం, దౌర్జన్యం లేని పాలన కో, వరద ముంపు లేని వరంగల్ పశ్చిమ కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హన్మకొండ 54 వ డివిజన్ ప్రజాదీవన పాదయాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ప్రజాదీవెన పాదయాత్ర పాత ఆర్టీవో ఆఫీస్ దగ్గర నుండి ప్రారంభమై టీవీ 9 ఆఫీస్, సాయి నగర్, ప్రేమనగర్, స్వామి గణపతి టెంపుల్, మీదుగా సాగి పోచమ్మ కుంట వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరం బిఆర్ఎస్ పాలనలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళింది. కె.సిఆర్ ఇస్తానన్న నిధుల్లో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జాప్యం చేశారని విమర్శించారు. వరంగల్ నగర అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన నిధుల్లో 30శాతం కమీషన్ ఇస్తూ కార్పొ రేట్ వ్యవస్థకు కాంట్రాక్టర్లకు అప్పనంగా అప్ప చెబుతున్నారని ఆరోపించారు. స్మార్ట్ సిటీ నిధుల్లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తానని స్పష్టం చేశారు. నిర్మించి వృథాగా ఉంచిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నేను గెలిచిన మరుక్షణమే అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తం రావు దాల్వి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, కూర వెంకట్, గుంటి స్వప్న, వరుణ్ గౌడ్, నల్ల సత్యనారాయణ, సిరబోయిన సతీష్, నిఖిల్‌కుమార్, శ్యాం, డి.సుమన్, డి. మహేష్, సిహెచ్ ప్రశాంత్, రాజిరెడ్డి, రమేష్, సునీల్, రహీమున్నిసా బేగం విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ గోదారెడ్డి, బంక సరళ, డాక్టర్ రామకష్ణ, డాక్టర్ పులి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమలో 'దాస్యం' గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం 31 డివిజన్ పరిధిలో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ దాస్యం వినయ్ భాస్కర్ గెలుపే లక్ష్యంగా ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కారం అభివద్ధికి పాటుపడే వారికి అండగా నిలవాలని పేద మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని, నియోజకవర్గంలో 9 ఏళ్లలో ఎవరు ఊహించని స్థాయిలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. జెసిబి అడ్డ నంది హిల్స్ కాలనీ ,దీన్ దయాల్‌నగర్, జ్యోతిరావు పూలే ఫేస్ 1, ఫేస్ 2 చెట్లకుంట తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ,మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ , మోహన్‌రావు, డివిజన్ ఇంచార్జ్ జోరిక రమేష్ ,డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట వెంకన్న, డివిజన్ సీనియర్‌నాయకులు దేవులపల్లి జానకి రాములు , మాజీ డివిజన్ అధ్యక్షులు గుండు సదానందం, వేల్పుల వేణుగోపాల్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమా నులు మహిళా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి ముద్దసాని దంపతులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 33వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని శ్రీనివాస్ రాధిక దంపతులు గురువారం తూర్పు ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్ దంపతులకు తూర్పు ఎమ్మెల్యే నరేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని నమ్మడం లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ లో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి తూర్పులో గులాబీ జెండా ఎగరవేయాలి అన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు పరిధిలోని మాల్యతండా, గడ్డ పారతండా, పంచరాయి తండా లో బానోతు వెంకన్ననాయక్, సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ ఆధ్వర్యంలో కేఆర్ నాగరాజు సమక్షంలో పార్టీ కండు వాలు కప్పుకున్నారు. అలాగే చింత నెక్కొండలో వర్ధన్నపేట నియోజకవర్గం ఎల్‌డీఎం ఇంఛార్జి కుందూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మాజీ ఏ ఎంసి డైరెక్టర్, బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పల్లె పాటి శాంతి రతన్ రావు, బిజెపి మండల యూత్ అధ్యక్షులు వీరారపు యాకుబ్ రెడ్డి లతో పాటు భారీగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కిసాన్ కాంగ్రె స్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ చింత నెక్కొండ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, చెవులపెల్లి చలపతి రావు, గుగులోతూ కిషన్ నాయక్, శివ ఇంకా తదితరులు పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన

కాంగ్రెస్ పార్టీ తోనే సుపరిపాలన జరుగుతుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ తురుకల సోమారం ఎంపిటిసి లావుడియా సరోజన, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ పంతులు నాయక్,ఉప సర్పంచ్ రాఘవులు,చల్లా వెంకన్న, బూత్ కన్వీనర్ మురారి శెట్టి మహేష్, యూత్ ప్రెసిడెంట్ అజ్మీర సుధాకర్ నాయక్‌లు మండలం తురుకల సోమారం, చెరువు ముందు తండా లో గురువారం కాంగ్రెస్‌పార్టీ మానిఫెస్టో లో పొందుపరిచిన 6 గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ ఇంటింటికీ ప్రచారం కొనసాగించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు రతన్‌రావు

బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శాంతిరతన్‌రావు ఆ పార్టీకి రాజీనామా చేసి కేఆర్.నాగరాజు సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలోచేరారు. దీంతో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే అరూరీ రమేష్‌కు భారీ షాక్ తగిలినట్టేనని రాజకీయవర్గాలు భావిస్తున్నాయి.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మేమంతా నిరంతరం కషి చేస్తామని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం తథ్యమని అన్నారు. అనంతరం ఆయనను కేఆర్.నాగరాజు శాలువాతో సన్మానించి సత్కరించారు.

కాంగ్రెస్‌లో చేరిన ముస్లీం నాయకులు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ పట్టణానికి చెంది న ముస్లిం మైనార్టీ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నాయకులు రావుల హరీష్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, రాచకొండ రఘు, బండి శివకుమార్, శ్రీకాంత్, కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, మెట్టు నరసింహారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్, కొల్లి ఉమామహేశ్వరరావు, వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, బూరుగు నరేష్, బాలిన ప్రశాంత్, గంధం సుధాకర్ పా ల్గొన్నారు.

పలువురికి పెద్ది పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని సూర్యపేట తండాలో వాంకుడో త్ వెంకట్రాం మృతిచెందిన విషయం గురువారం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మతుని కుటుంబ సభ్యుల పరామర్శించి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల కిడ్నీ సమస్య తో బాధపడుతూ మరణించిన దారావత్ మాన్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని భరోసా కల్పించారు ఆయన వెంట సర్పంచ్ దారవత్ కిషన్, ఎంపీటీసీ డి.శ్రీను, ఉపసర్పంచ్ డి.శోభన్, ఖాధర్ పేట సర్పంచ్ కుమారస్వామి, కుటుంబ సభ్యులు డి.బాలు, డి.రెడ్య, డి.భాస్కర్, డి శ్రీను, జవహర్‌కొండ, డి.వెంకటేష్, డి.మురళి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 30న జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం పర్వతగిరి మండల కేంద్రంలో,అలాగే మండలం లోని రోళ్ళకల్ లో స్థానిక ప్రజా ప్రతినిధులు బూత్ ఇంచార్జీలు,100 ఓట్ల బాధ్యుల ఆధ్వర్యం లో గడప గడపకు తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించుకోవాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రంగుజనార్ధన్, ఎంపిటిసి మాడుగుల రాజు, మాజీ ఎంపీపీ రంగు రజిత, మండల పా ర్టీ అధ్యక్షుడు రంగు కుమార్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
14
గురువారం నవంబర్ 02, 2023 www.navatelangana.com

గ్రామ ప్రతీ ఆడబిడ్డ వివాహానికి రూ.10వేల సహాయం

నవతెలంగాణ-దామెర



మండలంలోని ఒగ్లాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి ఒక వినూత్న కార్యక్రమానికి గురువారం నూతన ఒరవడి చే పట్టారు. గ్రామంలోని ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లి దండ్రులకు భారం కాకూడదని నిర్ణయంతో గ్రా మంలో ఆడబిడ్డల పెళ్లిలకు రూ.10వేలు ఆర్థిక సాయం తనవంతు సహాయంగా అందిస్తానని గత జనవరి 26న ఒక ఆదర్శవంతమైన నిర్ణ యం తీసుకొని నాటి నుండి పెళ్లయిన వారికి అందిస్తూ వస్తున్నారు. ఇదే నేపథ్యంలో ఇటీవల దుర్శె ట్టి లలితా రమేష్‌ల కూతురు అంజలి వివాహము నిశ్చయంకాగా వారి ఇంటికి వెళ్లి రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు ఎండి సుల్తానా, రజిని, రాధా, ఎండి పర్వీన్, సుజాత. కేతిపల్లి రాజిరెడ్డి. కిన్నెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలంటూ సీపీఎం నిరసన

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని కొత్తకొండ గ్రామం గాంధీ చౌక్ నుండి ధర్మారం వెళ్లే రహదారి గుంతలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని సిపిఎం నాయకులు గురు వారం నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు మార్గం బురద తో గుంతలు ఏర్పడి వచ్చి పోయే వారికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. పలు మార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే గుంతలు పూడ్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జుర్రు సంపత్ కుమార్ మండల అధ్యక్షులు అజ్మీర బిక్షపతి నాయకులు రొంటాల మల్లేశం ఓగలబోయిన మల్లయ్య ఐలయ్య కొమురయ్య స్వరూప పాల్గొన్నారు.

కేసీఆర్ అబద్ధపు రాజకీయాలను తరిమికొట్టాలి : ఏఐసీసీ నేత డాలిశర్మ

నవతెలంగాణ-పరకాల



తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోకుండా పదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రంలో జూట రాజకీయాలు చేస్తూ నిరుద్యోగులకు రైతులను మోసం చేస్తూ కుట్రలు చేస్తున్నారని ఏఐసీసీ మహిళా నాయకురాలు డాలి శర్మ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీను ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏఐసీసీ మహిళా నాయకురాలు డాలి శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్‌రావుల పాలనలో ప్రజలు మోసపోతున్నారన్నారు. యువత ఉద్యోగాల నోటిఫికేషను తో మోసం చేస్తూ పేపర్లు లీకేజీ చేస్తు లక్షఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రవళిక నోటిఫికేషన్ల ఉద్యోగ పేపర్ లీకేజీల తో ఉద్యోగం రాదనే దిగులుతో ఆత్మహత్య చేసుకుంటే రాజకీయ కుట్ర చేసి ఆమె ప్రాణానికి ఆత్మ శాంతి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అదే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు తో లక్ష కోట్ల ధనాన్ని సంపాదించి కేసీఆర్ కుటుంబమే బాగుపడుతూ కుంగిన బ్రిడ్జి కి ఎవరు బాధ్యులు అవుతారో చెప్పాల్సి ఉందని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందలేదని అభివృద్ధి చెందింది కేవలం కేసీఆర్ కుటుంబమే అ న్నారు. ప్రజలు కాదన్నారు. రైతులను, నిరుద్యోగులను, మహిళలను అనేక రంగాల్లో అనేకసార్లు మోసం చేస్తూ గారడి విద్యలతో తన వైపు లాక్కొని స్కీముల పేరుతో స్కాములు చేస్తున్నారని అన్నారు .దళితులకు,ఆదివాసులకు సంక్షేమ పథకాలు అందజేస్తానని దళితబంధుతో మోసం చేయడం తన నైజం అని మళ్లీ నిరూపించుకున్న ఝూట రాజకీయ నాయకులు కెసిఆర్ లాంటి వారు దేశంలో మరెవ్వరు లేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు కచ్చితంగా అమలు పరుస్తారని రాజస్థాన్, ఛత్తీసఘడ్, కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి హామీలను నెరవేర్చుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ కార్డులను కచ్చితంగా అమలు చేస్తుందని ,నిరుపేద మహిళల అభివద్ధి కోసం కషి చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేలా ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు మంద రాంచందర్, చిన్నాల గోనాథ్ ,కౌన్సిలర్ జయమ్మ, రంజాన్, కొలుగూరి రాజేశ్వరరావు, సుధాకర్‌రావులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని ఒక వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-దామెర

గురువారము వాహనము ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని ఊరుగొండ లో జరిగినది. స్థానికుల కథనం ప్రకారం 163 జాతీయ రహదారిపై ఊరుగొండ నుండి దుర్గంపేట వైపు రోడ్డు దాటే క్రమంలో అటుగా వెళుతున్న కారు ఢీకొనగా ఊరుగొండ కు చెందిన దేవులపల్లిసాంబయ్య (58)కి గాయాలు కాగా వెంటనే స్థానికులు స్పందించి ఆసుపత్రికి తరలించారు.

బీఆర్ఎస్ ప్రచార రథానికి పూజలు

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ ప్రచార రథానికి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మజ్జిగ జైపాల్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మునిగాల సమ్మయ్య, స్థానిక సర్పంచ్ జన్ను కుమారస్వామి, మండల కో-ఆప్షన్ సభ్యులు గుంశావలి, మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ....

ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మినుములు వెంకన్న గౌడ్, చెరుకు యాదగిరి గౌడ్,గంగపురం చందు గౌడ్ గురువారం హనుమకొండలో ఎమ్మెల్యే నివాసంలో టీడీపీ పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజమణి బెన్షన్, గ్రామ శాఖ అద్యక్షుడు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ రెఫరీగా విష్ణువర్ధన్

నవతెలంగాణ-హన్మకొండ



నేషనల్ గేమ్స్‌రెఫరీగా హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీ హ్యాండ్ బాల్ కోచ్ బొడ్డు విష్ణువర్ధన్‌ను నియమించామని సాట్ డైరెక్టర్ కే. లక్ష్మి తెలిపారు. గోవాలో ఈనెల 4 నుంచి 9వ తేదీ వరకు జరిగే నేషనల్ గేమ్స్‌లో హ్యాండ్ బాల్ రిఫరీగా విష్ణువర్ధన్ వ్యవహరిస్తారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గేమ్స్ కాంపిటీషన్ డైరెక్టర్ ఎం.కార్తికేయన్ తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, శాట్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్, హనుమకొండ డివైఎస్ఓ గగులోతు అశోక్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అజీజ్‌ఖాన్, కైలాస్ యాదవ్, కోచ్‌లు, డిఎస్ఏ సిబ్బంది అభినందనలు తెలిపారు.

5న ఛలో ఇందిరా పార్క్ : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ- హనుమకొండ

ఈనెల 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మాదిగల యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్‌ఖన్నా మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మార్పీఎస్ టీఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక మునపు అయిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మాదిగలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. గ్రామస్థాయి నుండి మాదిగలు యుద్ధభేరి వేలాదిగా తరలివచ్చి మాదిగల యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి విజయ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి యోబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టెపుల ప్రశాంత్, మధు, గంగారపు యశ్వంత్, గిన్నారపనీల్ కుమార్, సంజీవ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ కాళీప్రసాద్‌రావు

నవతెలంగాణ -పరకాల

బీజేపీ పరకాల నియోజకవర్గం అభ్యర్థిగా మూడవ జాబితాలో డాక్టర్ కాళీ ప్రసాద్ పరకాల నియోజకవర్గ బీజెపి పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంతో పార్టీ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు పరకాల అభ్యర్థిగా డాక్టర్ కాళీప్రసాద్‌రావును ప్రకటించడంతో పట్టణంలో బాణా సంచాలు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లా డుతూ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడిని అరికట్టేలా బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల పోరాడి బిజెపి గెలిచేలా చేస్తామని అందుకు నియోజకవర్గ ప్రజలు బిజెపి పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-శాయంపేట

బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తున్న వారిని బైండోవర్ చేసినప్పటికి, బైండోవర్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ మద్యం విక్రయాలు చేపడుతున్నారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై దేవేందర్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయిస్తున్న వారిపై అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్ చేసినప్పటికీ నియమ నిబంధనలు ఉల్లంఘించి కాట్రపల్లి గ్రామానికి చెందిన మిర్యాల నరేష్ మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నియమ నిబంధనలు ఉల్లంగించినందుకు అతనికి లక్ష రూపాయల జరిమాన, 15 రోజుల జైలు శిక్ష విధించబడునని తెలిపారు. మండల పరిధిలోని బెల్ట్ షాప్ విక్రయదారులు గమనించి గ్రామాలలో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని, లేనియెడల చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావలసి వస్తుందని ఎస్సై హెచ్చరించారు.

వేలేరును సందర్శించిన ట్రైనీ కలెక్టర్

నవతెలంగాణ-వేలేరు

శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ ఐఏఎస్ వేలేరు మండలాన్ని గురువారం సందర్శించారు. సందర్శణలో బాగంగా శాలపల్లి గ్రామన ర్సరీ, శ్మశానవాటిక, సోడశపల్లి పల్లెప్రకతి వనంలను పరిశీలించారు. అ నంతరం ఎంపిడిఓ కార్యాలయంలో అదికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న ఎంపిఓ విమల, కార్యద ర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట : క్రిష్టఫర్ తిలక్

నవతెలంగాణ-కమలాపూర్

కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్ద పీట వేస్తుందని ఎఐసిసి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. గురువారం కమలాపూర్ మండల కేంద్రంలో లక్ష్మీగణపతి గార్డెన్స్‌లో కమలాపూర్ మండల బూత్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రిస్టోఫర్ తిలక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, అందుకే రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పై ప్రజలు అసంతప్తితో ఉన్నారన్నారు. 2024లో రాష్ట్రంలో అధికారంలో చేపడుతామని అన్నారు.

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

అనంతరం శనిగరం గ్రామానికి చెందిన గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రాజు, కమలాపూర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆడకు విజయ, రజితల ఆధ్వర్యంలో శ్రీరాముల పల్లి, గూడూరు, పంగిడిపల్లి గ్రామాల నుండి బిజెపి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. హుజురాబాద్ నియోజ కవర్గం అభ్యర్థి వొడితల ప్రణవ్ కండువాలు కప్పి దాదాపుగా 200 మంది కార్యకర్తలు పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎయుఐ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధు యాదవ్, కమలాపూర్ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు వత్తి కష్టారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షులు గుండారపు చరణ్ పటేల్, ఓబిసి కో-ఆర్డినేటర్ తౌటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, పొడేటి బిక్షపతి, విష్ణుదాసు వంశీధర్రావు, కుంబంపాటి ప్రసాద్, కిన్నెర కష్ణమూర్తి, కనకరత్నం, జనగని శివగౌడ్, కొండపాక మనీష్ గౌడ్, సురేందర్, మహిళ మండల అధ్యక్షురాలు సునీత, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి : వొడితెల

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ప్రజలు మూడోసారి అవకాశం ఇవ్వాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కోరారు.మండలంలోని కొప్పూరు మాణిక్య పూర్ గాంధీనగర్ రత్నగిరి రంగయ్యపల్లి వంగర గ్రామాల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గాన్ని సస్య శ్యామలం చేయిస్తానని పేర్కొన్నారు కాంగ్రెసోళ్ల కల్లి బొల్లి మాటలు నమ్మవద్దన్నారు.నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరి ష్కారం చేశానని తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడి అధిక నిధులు తీసుకు వస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పార్టీలో చేరిన బీజేపీ కార్యకర్తలు

నవతెలంగాణ-ఐనవోలు

మండలం ఒంటిమామిడిపల్లి, కక్కిరాలపల్లి గ్రామాల నుండి పలువురు బీజేపీ కార్యకర్తలు కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నా రు. అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతనికి కషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పొన్నల శంకర్, పెండ్లి నాగరాజు,రాజ్ కుమార్, రఘుపతి,ముస్కు అజయ్,పైండ్ల రాజు, పొన్నం రాజు,కౌశిక్,శ్రీకాంత్,నరేష్, అమ్మీర్ పాషా,అక్బర్,రషీద్ తదితరులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ,ఎంపిపి మధుమతి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలి,వైస్ ఎంపిపి మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,రైతు బందు అధ్యక్షులు సమ్మయ్య, టెంపుల్ చైర్మన్ జైపాల్,మండల కో ఆప్షన్ గుంశావలి,సొసైటీ వైస్ చైర్మన్లు చందర్ రావు, బాబు,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షులు విజయ్ భాస్కర్,మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ అలీ, ప్రచార కార్యదర్శి కొమలత,యూత్ అధ్యక్షులు నరేష్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లునాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ గోకారపు శ్యాంకుమార్‌కు భారత్ అవార్డు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నవంబరు ఒకటి ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవం పురస్కరించుకొని విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ పత్రికల పని చేస్తున్న ఫోటో జర్నలిస్టులకు నవంబర్ 1 ప్రపంచ ఫోటో జర్నలిజం డే పురస్కరించుకొని ఈ ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు సుమారు 600 మంది ఫోటో జర్నలిస్టులు ఈ పోటీలో పాల్గొన్నారు ఈ పోటీలో రెండు విభాగాలుగా నిర్వహించారు ఒకటి ఫోటో జర్నలిజం రెండవది పండుగలు ఈ పోటీలలో మొదటిది మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి మరియు ఆరు అప్రిసేషన్ అవార్డులుగా కమిటీ వారు నిర్వహించారు ఫోటో జర్నలిజం విభాగంలో తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన ది హన్స్ ఇండియా ఫోటో జర్నలిస్టు గోకారపు శ్యాం కుమార్ ది హాన్స్ ఇండియా ఆంగ్ల దినపత్రిక అప్రిసియేషన్ అవార్డు గెలుచుకోవడం జరిగింది.

ఈ అవార్డు ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతి గౌరవ డాక్టర్ జస్టిస్ మన్మధ రావు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆర్టిస్టు రామారావు అతిథుల చేతుల ఈ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న గోకారపు శ్యాం కుమార్, ఇంకెన్నో జాతీయస్థాయి అవార్డులు అందుకుంటానని తన ప్రతిభను చాటుకుంటానని తెలియజేశారు.

సీపీఎస్ అంతానికి టీఎన్‌జివోస్ కృషి

నవతెలంగాణ-సుబేదారి

సీపీఎస్ అంతానికి టీఎన్‌జివోస్ కృషి చేస్తుందని హనుమకొండ జిల్లా టీఎన్‌జిఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అన్నారు. ఆయన అధ్యక్షతన జిల్లా అత్యవసర సమావేశం టిఎన్‌జీఓస్ భవన్ కలెక్టరేట్ లో గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 3న ఆల్ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగే ఢిల్లీ చలో కార్యక్రమానికి టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన హాజరవుతున్నామని ఆ కార్యక్రమంద్వారా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్,కోశాధికారి పనికెల రాజేష్, కేంద్ర సంఘ నాయకులు శ్యామ్ సుందర్, కత్తి రమేష్,రాము నాయక్, మోయిస్,లక్ష్మీ ప్రసాద్, సలీం,శ్రీనివాస్, రాజ మౌళి,బింగి సురేష్, శ్రీనివాస్, రాజేష్ కన్నా, రాంప్రసాద్, గౌతమ్, పైడిరాజు, రామాంజనేయులు, అనుప్, రాజీవ్, మిస్బా, ప్రణయ్, పద్మి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జూడో క్రీడాకారులకు లయన్స్ క్లబ్ టీషర్టుల పంపిణీ





నవతెలంగాణ-హన్మకొండ

67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నవంబర్ నెలలో జమ్మూ కాశ్మీర్‌లో జాతీయస్థాయి జూడో పోటీలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్ల కోసం టీ షర్టులను లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ వారు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ సయ్యద్ సర్వరాజుద్దీన్ మాట్లాడుతూ జూడోలాంటి మార్షల్ఆర్ట్స్ స్వయం రక్షణకు ఉపయోగపడతాయన్నారు. నవంబర్ నెలలో 14 ఏళ్లలోపు పిల్లలకు జమ్మూ కాశ్మీర్‌లో జాతీయ స్థాయి జూడో పోటీలు జరుగనున్నాయని తెలిపారు. ఆ పోటీలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్ల కోసం టీ షర్టులను బుధవారం పంపిణీ చేసామన్నారు. బాలబాలికలు చదువుతోపాటు క్రీడలలో పాల్గొంటే మానసిక, శారీరక దఢత్వం, ఆరోగ్యం లభిస్తుదని తద్వారా జీవితంలో అన్నిరంగాల్లో రాణిస్తూ ఎదగవచ్చన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తినినింపి రాష్ట్రానికి అవార్డులు తీసుకురా వాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ సయ్యద్ సర్వరాజుద్దీన్, కోశాధికారి లయన్ టి.రమేష్‌బాబు, లయన్స్ గ్రూప్ బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం : జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి శూన్యమని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. శాయంపేట గ్రామానికి చెందిన బిజెపి చేనేత కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ మామిడి సుదర్శన్, పి ఎ సి ఎస్ మాజీ డైరెక్టర్ బాసాని చంద్రమౌళి గురువారం జి ఎస్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో 6 గ్యారెంటీ పథకాలను అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ లక్షల కోట్ల రూపాయలతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్లు దండుకోవడంతో ఇంజనీర్లు నాసిరకంగా నిర్మించడంతో మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలలో డొల్లతనం బయటపడిందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 9 ఏళ్లగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. నవంబర్ 30న జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మారేపల్లి రాజు, శంకర్ పాల్గొన్నారు.

ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి అంకితభావం అందరికి ఆదర్శం

నవతెలంగాణ-సంగెం



కూలీలకు పనులు కల్పించడంలో కాట్రపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన చింతిరెడ్డి తిరుపతిరెడ్డి చూపిన అంకితభావం ఆదర్శనీయమని ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల రవి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పథకంలో కాట్రాపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చింతిరెడ్డి తిరుపతిరెడ్డి ఈ నెల 26 అక్టోబర్ రోజున విధి నిర్వహణలో భాగంగా కాకతీయ కాలువలో ప్రమాదవశాత్తు పడి దుర్మరణం చెందారు. ఆయన స్మతిలో భాగంగా గురువారం కాట్రపల్లి గ్రామంలో మృతుని నివాసంలో సంతాప సభ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న పలువురు ఆయన పనితీరును ప్రశంసిస్తూ, ఫీల్డ్‌అసిస్టెంట్లను ప్రభుత్వం తిరిగి పనిలో తీసుకోవడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. కుటుంబ సభ్యులకి భరోసానిస్తూ రాబోయే కాలంలో అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి, రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు మేకల రవి, జిల్లా బాధ్యులు బిక్షపతి, రాజు, రమేష్, సత్యం, గణేష్ టీఏలు రమేష్, రాజు, చంద్రశేఖర్, సురేష్, సీఓలు విజయ్ కుమార్, వివేక్, పంచాయతీ కార్యదర్శులు ఎండి.ఖలీల్‌పాషా, కిరణ్, రమేష్, శ్రీలత, కళ్యాణి, సునీత, మండల బాధ్యులు శ్రీనివాస్,రాజు, సుమలత, శ్రీదేవి,లలిత,రాజేందర్,సంపత్, లింగమూర్తి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ముసలోడు జనగాం యాకయ్య పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో కేంద్ర బలగాల కవాతు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎన్నికల పురస్కరించుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘాలు జరగకుండా ముందస్తు చర్యగా, ఎస్సై గోదారి రాజకుమార్ ఆధ్వర్యంలో, స్పెషల్ పార్టీ పోలీసులు కవాతు నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు చింతలపల్లి దామర గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఎస్సై వెంట హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది వలి, సోమేశ్వర్ నాయక్, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో వర్గవిబేధాలు... కేఆర్ నాగరాజు వాహనంపై దాడి



నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో మరోసారి వర్గవిభేదాలు బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజుకు కారుపై గురువారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో రాత్రి సొంత పార్టీ కార్య కర్తలే దాడిచేశారు. సైకిళ్లను కారుపైకి విసిరివేయడంతో కారు ముందు అద్దం ధ్వంసమైంది. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. పోషాల వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ముగ్గురు కాంగ్రెస్ నాయకులు జక్కి శ్రీకాంత్, తాటికాయల దిలీప్, బిర్రు సాంబరాజులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవనున్న జర్నలిస్ట్ ఐత ప్రవీణ్



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అయిత ప్రవీణ్ కుమార్ బరిలో నిలవనున్నారు.గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అయిత ప్రవీణ్ కుమార్ ఎన్నికల అధికారుల నుండి నామినేషన్ పత్రాలను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశం ద్వారా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం నుండి ఆమోదం పొందిన పార్టీ అభ్యర్థిగానైనా లేదా స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీ చేస్తానని అన్నారు.ఈనెల 5,7 తేదీల్లో మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వర్ధన్నపేట

పాఠశాలలలో మొదటి వసతుల కల్పనకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యను అభివద్ధి చేసేందుకు కషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆద్వర్యంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద కస్తూరిబా బాలిక విద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అదనపుకలెక్టర్ అశ్వినితానాజీవాఖెడే, జిల్లా విద్యాశాఖాధికారి డి.వాసంతిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 360మంది విద్యార్థులు కలిగిన ఈ విద్యాలయనికి రూ.2 లక్షల రూపాయలతో బాలికల మూత్రశాలలు, టాయిలెట్స్ ను ఆధునికరించడం జరిగింది. బాలికల నెలసరికి అవసరమగు సేఫ్టీ నాప్కిన్స్ తయారీ కోసం రూ.20వేల రూపాయల విలువ కలిగిన వెండింగ్ మిషన్స్ ను అందించిన యూనియన్ బ్యాంక్ అధికారులను కలెక్టర్ అభినందిస్తూ భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను ఇతర పాఠశాలలకి విస్తరింపచేయాలని కోరారు. డీఈవో డి.వాసంతి మాట్లాడుతూ 10వ, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులకి విద్యాపరమైన సూచనలు తెలియజేస్తూ మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు మానసికంగా సిద్ధం కావాలని, మెరుగైన ఫలితాలతో జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ నెల 3వ తేదీన జరుగబోయే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే-ఎస్ఈఏఎస్‌కి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించి, తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు, కస్తూరి బా విద్యాలయ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు వివరించాలి

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్**



నవతెలంగాణ-వర్ధన్నపేట

మూడోసారి సీఎం కేసీఆర్ ని ముఖ్యమంత్రి గా చేసుకోవడానికి పార్టీ శ్రేణులు కంకణబద్ధులై ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రము లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బూతు ఇంచార్జీలు, 100ఓట్ల ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే అరూరి రమేష్ విసతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలనీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 28రోజుల ప్రతీ కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కషి చేయాలనీ కోరారు. గ్రామాలలోని ప్రతీ ఓటరు దగ్గరకి వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను తెలపాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను కులంకుశంగా వివరించాలని తెలిపారు. మండలలో పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామస్తులతో చర్చించాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీల టెంపరరీ లీడర్లు ఏమీ చేయలేరని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా మద్దతు పూర్తిగా బిఆర్ఎస్ పార్టీకే ఉందని అన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి, మహారాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ నేత ప్రకాష్ రాథోడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు, డిక్లరేషన్లకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని తెలుసు కొని ఈరోజు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. అలాగే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించినటు వంటి 6 గ్యారంటీలను, మహాలక్ష్మి స్కీం, రైతు భరోసా, గహజ్యోతి, ఇంది రమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను క్లుప్తంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతిఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి దొమ్మటి సాంబయ్య, నడికూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, నడికూడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమార్, కోడెపాక సదయ్య, మండల మీడియా కోఆర్డినేటర్ కోడపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో క్రీడాకారుడు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

భీమారం గ్రామానికి చెందిన ముచ్చ పున్నం అనారోగ్యంతో గురువారం మతి చెందాడు. మృతుడు కుంగ్‌ఫూ, కరాటేలో బ్లాక్ బెల్టుతో పాటు కబడ్డీలో రాష్ట్రస్థాయి క్రీడాకారుడు. భీమారం గ్రామానికి చెందిన పున్నం ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అనేక రాష్ట్రస్థాయి క్రీడాంశాలలో పాల్గొని ఎన్నో బహుతులు సాధించి ఎంతో మంది క్రీడాకారులను అందించారు.ఆయన మృతి క్రీడాలోకానికి తీరని లోటని తోటి క్రీడాకారులు, గ్రామస్తులు ఆవేధన వెలిబుచ్చారు.

పరకాల ప్రజలే నా ధైర్యం..నా బలం..బలగం : చల్లా



నవతెలంగాణ-పరకాల / నడికూడ

పరకాల నియోజకవర్గ ప్రజలే నా బలం ..బలగమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అ న్నారు. గురువారం నడికూడ ఉదయం మండలం వెంకటేశ్వరపల్లి ,నార్లపూర్, చర్లపల్లి గ్రామాల్లో, పరకాల మండలంలోని పోచారం ,అలియాబాద్, కామారెడ్డి పల్లెలో సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని, బతుకమ్మలు, డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో మహిళలు, కళాకారులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే చల్లాను ఆహ్వానించారు. ప్రచారంలో భాగంగా వాడవాడలా తిరుగు తూ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత పదేండ్లకి ముందు పరకాల నియోజకవర్గం ఎలాఉంది ఇప్పు డుఎలా ఉందని ఆలోచించుకోవాలి. పరకాల నియోజకవర్గంలో హన్మంతుడి గుడి లేని ఊరు లేదు బీఆర్ఎస్ సంక్షేమాభివృద్ధి ఫలాలు అందని గడప లేదు.

నియోజకవర్గవ్యాప్తంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాను.. ఆసరా మొదలు కళ్యాణ లక్ష్మీ వరకు, రైతు బంధు నుండి కాళేశ్వరం ప్రాజెక్టు వరకు, టెక్స్‌టైల్‌పార్కు ఇలా ఒక్కటేమిటి కొన్ని వందల పథకాల ఫలాలను పరకాల నియోజకవర్గ ప్రజలందరికి అందించి మళ్లీ ఎన్నికల్లో మీ ఓటు అడగటానికి మీముందుకు వస్తున్నాను.. ఎన్నికలనగానే సంక్రాంతి పండక్కి గంగిరెద్దులు వచ్చే మాదిరి కాంగ్రెస్ పార్టీ..బీజేపీ పార్టీవాల్లు మీముందుకు వస్తున్నారు. గత పదేళ్లలో మీతో..మీ మధ్య ఉన్నది ఎవరనేది ఆలోచించుకోవాలి. కంటి ముందు అభివద్ధి, ఇంటి ముందు అభ్యర్థిగా నేను కన్పిస్తున్నాను. ఎవరో కాంగ్రెస్ పార్టీ నుండి పరకాలలో పోటి చేస్తున్నారంట.. ఎన్నికల్లో ఎవరైన ఎక్కడైన పోటి చేయచ్చు అయితే నర్సంపేటలో రెండు సార్లు నువ్వు మాకోద్దు అని ప్రజలు చీదరించుకున్న, వరంగల్ వెస్ట్ ప్రజలు మీరు వేస్ట్ అని తరిమికొడితే పరకాల వస్తున్నాడు. పారాచూట్ నాయకులకు మనం ఓట్లు వేస్తామా..?..రాకెట్ కంటే వేగంగా స్పందించే బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తామా అనేది అందరూ ఆలోచించుకోవాలని తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను దేశంలోనే నంబరు వన్ స్థానంలో నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పాలన అంటే కరెంటు కష్టాలు, కాంగ్రెస్ పాలన అంటే ఆడబిడ్డలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ధర్నాలు, ఎరువుల కోసం రైతన్న లు క్యూలైన్లు,రైతన్నల ఆత్మహత్యలు,నేతన్నల ఆత్మహత్యలు ..అప్పట్లో కరెంటు ఉంటే వార్త. కానీ ఇప్పుడు కరెంటు పోతే వార్త అన్నట్లు కరెంటు సమస్యలను తీర్చాడు ముఖ్యమంత్రి కేసీఆర్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్, జెడ్పీటీసీ కోటపాక సుమలత కరుణాకర్, టిఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, నందికొండ గణపతి రెడ్డి, సర్పంచులు లక్ష్మీ రాజేందర్, నీలా సమ్మయ్య, సమన్వయ కమిటీ సభ్యులు నందికొండ జైపాల్ రెడ్డి, నాగిరెడ్డి, సు దాటి వెంకన్న, పాడి ప్రతాపరెడ్డి, తిప్పర్తి సాంబశివరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లారం అనిల్, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ బిక్షపతి, పిఎసిఎస్ ఛైర్మన్ నల్లేలలింగమూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామకమిటీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని కంఠాత్మకూర్‌లో యాదవ సంఘంకు చెందిన కాంగ్రెస్ నాయకులు పరకాల మాజీ వైస్ ఎంపీపీ కొంగంటి తిరుపతి, సామాజి చంద్రమౌళి, కొంగంటి రవీందర్, సామాజి భాస్కర్, కొంగంటి రఘు, కొంగంటి పెద్ద సాంబయ్య, ధోనీకి రాజలింగంలు ఆ పార్టీకి రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పారు.

ప్రైవేటు స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం





- **రోడ్డు ప్రక్కన తవ్విన కాలువలోకి దిగబడిన బస్సు**
- **బస్సులో ప్రయాణిస్తున్న 45 మంది విద్యార్థుల సురక్షితం**
- **ఊపిరి పీల్చుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులతో వెళ్తున్న ప్రైవేటు స్కూల్ బస్సు సూర్య నాయక్ తండా గ్రామ శివారులో బస్సు స్టీరింగ్ లాక్ కావడంతో రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. కాలువ ఒడ్డుకు బస్సు ఆనుకొని నిలబడడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న 45 మంది విద్యార్థులను సురక్షితంగా బయటపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలోని సన్‌రైస్ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం సమీప గ్రామాల నుండి విద్యార్థులను తీసుకురావడానికి స్కూల్ బస్సు ఏర్పాటు చేశారు. మొదటి ట్రిప్పులో సాధోనిపల్లి, నిజాంపల్లి, సూర్యనాయక్ తండా గ్రామాల నుండి 45 మంది విద్యార్థులను తీసుకొని బయలుదేరారు. ఈ క్రమంలో గ్రామ శివారులోకి బస్సు రాగా ఒకేసారి బస్సుస్టీరింగ్ లాక్ కావడంతో రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. డ్రైవర్ వేమునూరి రాజు చాకచక్యంతో బస్సును నిలిపివేశాడు. బస్సులోని పిల్లలు కేకలు వేయడంతో పక్కనే ఉన్న గ్రామస్తులందరూ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బస్సులో నుండి పిల్లలను దింపివేశారు. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఎలాంటి అపాయంచోటు చేసుకోకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ భూక్య రమేష్ పోలీసులకు సమాచారం అందించారు. కాలువలోకి దిగిన బస్సు కాల్వ గట్టుకు ఆనుకోవడంతో బోల్తా పడకుండా పెను ప్రమాదం తప్పింది. డ్రైవరు బస్సును నియంత్రించకపోతే మరొక ఐదు మీటర్ల దూరంలో భూక్య మేఘ్యాకు చెందిన వ్యవసాయ బావిలో పడిపోయే ప్రమాదం ఉండేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నిజాంపల్లి, సాధోనిపల్లి, సూర్య నాయక్ తండ గ్రామాలకు చెందిన విద్యార్థులు తల్లిదండ్రులు సంఘటన స్థలానికి చేరుకొని తమ పిల్లలను వారి వారి ఇండ్లకు తీసుకువెళ్లారు.

నేటి నుండి నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

- **కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల బరువు నేటి నుండి ప్రారంభం కానుంది. అందుకు తగినట్లు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 107 వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల అతను కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆధ్వర్యంలో నామినేషన్ల స్వీకరణకు కావలసిన అన్ని ఏర్పాట్లను దగ్గర ఉండి పూర్తి చేయించారు. నామినేషన్ల స్వీకరణకు కావలసిన సిబ్బందిని ఏర్పాటు చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ లావణ్య నామినేషన్ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు సమర్పించడానికి వచ్చే అభ్యర్థులకు కావలసిన సలహాలు సూచనలు అందించేందుకుగాను హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా పోటీలో నిలిచేందుకు వచ్చే అభ్యర్థులు కావలసిన ధ్రువపత్రాలను నియమించిన క్రమం పాటిస్తూ రిటర్నింగ్ అధికారికి సమర్పించవలనీ అన్నారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నిబంధనలకు లోబడి అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు. లిఅసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రేపు నుంచి ప్రారంభం. నామినేషన్ల స్వీకరణ 3న మొదలై 10 వరకు కొనసాగనుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించిన ఉన్నట్లు తెలిపారు. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణ, అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారన్నారు. 30న ఓటింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఫలితాలు వెలువడనున్నాయి తెలిపారు.

ఈ కార్యక్రమంలో 107- వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తనజీ వాకాడే, , అదనపు రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ వర్ధన్నపేటలు, డిప్యూటీ తహశీల్దారులు సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడి పాలకులకు గుణపాఠం తప్పదు

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు**



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో దోపిడి పాలకులకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి పెద్దచెరువు కట్టపై హసన్‌పర్తి వాకర్స్, స్విమ్మర్స్‌తో పాటు హసన్‌పర్తి జడ్పీఎస్ఎస్ మైదానంలోని బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను కలిసి ఈ ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే ప్రజల మధ్యనే ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని దోపిడి చేసిన బీఆర్ ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. గెలుపు కోసమే జిమ్మిక్కులు చేస్తున్న పాలకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలంతా కంకణ బద్ధులై ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ ఇస్తే పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని మాట తప్పి మోసం చేసిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇప్పుడు బీఆర్ఎస్ కాలం చెల్లిపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలు అంతే ఉత్సాహంతో ముందుకు సాగి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, కార్పోరేటర్ కాంటెస్ట్ మెంబర్ నన్నెంశెట్టి స్వామి,కనపర్తి కిరణ్‌కుమార్, ఆరెల్లి వెంకటస్వామి, బల్సుకూరి శ్రీనివాస్, బండ చంటిరెడ్డి, శశిధర్, శీలం పార్థసారథి, దూడల ప్రకాష్, శీలం పెద్దిరాజు, శీలం వంశీ, గొర్రె కిరణ్, సాయిని రాంరాజు, వేల్పుల సంపత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజార్టీయే లక్ష్యంగా కృషి చేయాలి

- **బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరూరి రమేష్**



నవతెలంగాణ-హసన్‌పర్తి

లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. మండలంలోని ఎర్ర గట్టుగుట్ట క్రాసురోడ్డు కేఎల్ఎన్ ఫంక్షన్‌హాలులో గురువారం హసన్‌పర్తి మండల బీఆర్ఎస్ పా ర్టీ విస్తృత స్థాయి సమావేశంలో రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు. నవంబర్ 30న జరగనున్న సాధారణ ఎన్నికలలో లక్ష ఓట్ల మెజారిటీయే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలన్నారు. రానున్న 28రోజులలో ప్రతీ కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కషి చేయాలన్నారు. గ్రామాలలోని ప్రతీ ఓటరు దగ్గరకి వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని, సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను కులంకుశంగా తెలియజేయాలని సూచించారు. మండల పరిధిలోని గ్రామాలలో చేపట్టిన అభివద్ధి పనులను గ్రామస్తులతో చర్చించాలన్నారు.ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా లక్ష ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎన్నికల పరిశీలకులు సత్య ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్, ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ రేణికుంట్ల సునీత, వైస్ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, రైతుబంధు కో-ఆర్డినేటర్ అంచూరి విజయ్, పాక్స్ చైర్మన్ జక్కుల రమేష్, మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు, మండలంలోని అన్ని గ్రామాల బూత్ ఇంచార్జీలు, 100ఓట్ల ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నకిలీ కరెన్సీ ముఠా గుట్టు రట్టు


- **నలుగురు అరెస్ట్, మరో ముగ్గురు పరారీ**
- **రూ.85వేల నగదు, రూ.4 లక్షల నకిలీ నోట్లు, రెండుకార్లు, 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం : హనుమకొండ ఏసీపీ కిరణ్‌కుమార్**



నవతెలంగాణ-హసన్‌పర్తి/హన్మకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నకిలీ కరెన్సీ ముఠా గుట్టు రట్టు చేశారు. వారి వద్ద రూ.85వేల నగదు, రూ.4 లక్షల నకిలీ నోట్లు, రెండు కార్లు, 5 సెల్‌ఫోన్లతో పాటు నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వారిలో నలుగురు పోలీసులకు చిక్కగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. కేయూ పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో హన్మకొండ ఏసీపీ కిరణ్‌కుమార్ నిందితుల అరెస్టు చూపుతూ వివరాలను వెల్లడించారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.బారీ నేతృత్వంలో హన్మకొండ ఏసీపీ కిరణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో కేయూ పోలీసు స్టేషన్ పరిధి చింతగట్టు ఔటర్ రింగురోడ్డు వద్ద అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. ములుగు ఘన్‌పూర్‌కు చెందిన పోరిక రాజుకుమార్‌తో పాటు అతనికి తెలిసిన బూర శ్రీకాంత్, రాజేష్, మంతెన కావ్య నలుగురు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లవ్యాపారం చేస్తున్నారు. వీరు రెండుకార్లలో ఔటర్ రింగు రోడ్డు మీదుగా ప్రయాణం చేస్తున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న కేయూ, టాస్క్‌ఫోర్స్ పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహిస్తుండగా వారిని గమనించి ఆపకుండా వేగం పెంచారు. అనుమానం వచ్చిన పోలీసులు వారిని వెంబడించి ఎంహెచ్ 46 ఏఎల్ 3845, ఏపీ 09బీఎస్ 3888 నెంబరు గల కార్లను పట్టుకున్నారు. అప్పటికే అందులు ప్రయాణిస్తున్న కొంత మంది వ్యక్తులు పారిపోగా మిగిలిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని సోదా చేయగా అందులో కొన్ని నకిలీ నోట్ల కట్టలు, కొన్ని అసలు నోట్ల కట్టలు అని తేలింది. కారులో ప్రయాణిస్తున్న పోరిక రాజుకుమార్, బూర శ్రీకాంత్, రాజేష్, మంతెన కావ్యలు నలుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం వెల్లడించారు. వారు నలుగురు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ నోట్ల వ్యాపారం చేస్తున్నట్లు చెప్పారు. నిజమైన నోట్లను కావాల్సిన వారి వద్ద నుంచి తీసుకొని రెండింతల నకిలీ నోట్లను మార్చి మార్కెట్‌లో చలామని చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. గతంలో పోరిక రాజుకుమార్ చాలా సార్లు జైలుకి వెళ్లి వచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో రాజుకుమార్ నాందెడ్‌కు చెందిన పఠాన్ ఆలియాస్ హుస్సేన్ అనే వ్యక్తిని పరిచయం చేసుకొని నకిలీ నోట్ల వ్యాపారం చేస్తూ వచ్చిన లాభం చెరిసగం పంచుకునేందుకు ఒప్పందం చేసుకున్నారు. నాందేడ్‌కు చెందిన ఓంకార్ విశ్వనాథరావు బూరె, విష్ణు కవాల్‌లు నకిలీ నోట్ల చలామణి కోసం పఠాన్ చెప్పినట్లుగా హన్మకొండలోని మయూరి లాడ్జ్ పక్కనే ఉన్న సతీష్ లాడ్జికి చేరుకున్నారు. పోరిక రాజుకుమార్ వారిని హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్‌కు రప్పించుకొని వారి వద్ద రూ.2 లక్షలు నగదు తీసుకొని రూ.4 లక్షల నకిలీ నోట్లు ఇచ్చాడు. అనంతరం రాజుకుమారు వారు ఇచ్చిన రూ.2 లక్షల అసలులో రూ.1 లక్ష పఠాన్‌కు ట్రాన్స్‌ఫర్ చేసాడు. మిగిలిన వాటిలో బూర శ్రీకాంత్‌కు రూ.10వేలు, కావ్యకు రూ.5వేలు ఇచ్చి అతను అక్కడ సమీపంలోని బుక్‌స్టాల్‌కు వెళ్లి స్పెసిమెన్ కరెన్సీ తీసుకొని నల్లని పేపర్స్ వాటిని రూ.500 నోటు అంత కట్ చేసిన నలుపు రంగు పూసిన నోట్లు ఇచ్చి మీరు ఇంటికి వెళ్లి హైపో ద్రావణంలో కడిగితే అవి రూ.500 నకిలీ నోట్లుగా మారుతాయని చెప్పారు. అనంతరం వారు రూ.4 లక్షల నకిలీ నోట్లను తీసుకొని పోరిక రాజుకుమార్ అతనితో పాటు ఉన్న వ్యక్తులను హన్మకొండ దాటించే వరకు తోడు రమ్మనగా వాటిని తీసుకొని వెళ్తున్న క్రమంలో చింతగట్టు బ్రిడ్జి వద్ద పోలీసులకు చిక్కారు. ఈ తనిఖీలలో పోరిక రాజుకుమార్, ఓంకార్ విశ్వనాథరావు బూరే, విష్ణుకవాల్, దొండ్డి సంబాజీలను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.85వేల నగదు, రూ.4 లక్షల నకిలీ నోట్లు, రెండు కార్లు, 5 సెల్‌ఫోన్లు, నకిలీ కరెన్సీ తయారు చేయుటకు కావాల్సిన సామాగ్రిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు. పారిపోయిన నిందితులు రాజేష్, బూర శ్రీకాంత్, మంతె కావ్యల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేసినట్లు ఏసీపీ వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన కేయూసీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా అభినందించారు. ఈ సమావేశంలో కేయూసీ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య, ఎస్సై సురేష్, అనిల్, రాజుకుమార్, టాస్క్‌ఫోర్స్ సీఐ రాంబాబు, ఎస్సై శరత్, సిబ్బంది అశోక్, సాంబరాజు, సత్యనారాయణలు పాల్గొన్నారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుతాం



నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కార మయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ అన్నారు. డీవైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రగట్టుగుట్ట వద్ద డీవైఎఫ్ఐ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. డీవైఎఫ్ఐ 1980, నవంబర్ 1, 2, 3 తేదీల్లో లుధియనాలో ఏర్పడిందన్నారు. యువజనోద్య మంలో అనేక మంది అమరవీరుల త్యాగం చేసి వారి ప్రాణాలను అర్పించారని తెలిపారు. భవిష్యత్‌లో కుడా అమరవీరుల స్ఫూర్తితో నేడు నిరుద్యోగులు, యువతి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నాంపల్లి మౌనిక, లోకి చందు, మెట్టు సమ్మయ్య, రమణారెడ్డి సముద్రాల రాజు, కిరణ్, లలితలు పాల్గొన్నారు.